జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :294 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 02 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్


తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.





2లో..

# పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో'

ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వండతో ప్రజల్లో ఆనందం

గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదు

వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదు

నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన

మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పింఛన్ల పంపిణీలో పేదవారిని చులకనగా చూస్తే సహించనని హెచ్చరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కష్టపడుతున్నానని తెలిపారు. మానవత్వంతో దివ్యాంగుల కోసం 12 రెట్లు పింఛన్లు పెంచామన్నారు. రాజకీయ ముసుగు వేసుకొని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించనని వార్నింగ్ ఇచ్చారు.



## మరోమారు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

కూటమి అక్రమాలను ఎండగట్టడమే లక్ష్యం

వైసీపీ యూత్ వింగ్‌తో భేటీలో జగన్ ప్రకటన

అమరావతి:మరోమారు రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి అధికార కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తానని వైకాపా అధినేత జగన్ ప్రకటంచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అఖండ మెజారిటీతో గెలవడానికి ప్రధాన కారణాల్లో వైఎస్ జగన్ సుదీర్ఘ పాదయాత్ర ఒకటి అని నిస్సందేహంగా చెప్పచ్చు. 3 వేల 648 కిలోమీటర్ల మేర 341 రోజులు జరిగిన ఈ పాదయాత్ర ఒక ట్రెండ్ సెట్టర్ అని చెప్పాలి. ఈ పాదయాత్రకు వచ్చిన రెస్పాన్స్ అప్పట్లో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు మళ్ళీ అదే సీన్ రిపీట్ కానుందని తెలుస్తోంది. 2029 ఎన్నికలకు ముందు మరోసారి పాదయాత్ర చేస్తానని ప్రకటించారు జగన్. మంగళవారం తాడేపల్లిలో వైసీపీ యూత్ వింగ్ తో భేటీ అయినా జగన్ ఈమేరకు సంచలన నిర్ణయం ప్రకటించారు. యూత్ వింగ్ పార్టీలో క్రియాశీలకమైందని.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని అన్నారు జగన్. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని.. లీడర్లుగా ఎదిగేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు జగన్. వచ్చే ఎన్నికలకు ముందు ఎలాగో తన పాదయాత్ర ఉంటుందని..

అప్పుడు సోషల్ మీడియా యాక్టివిస్టులు ప్రతి ఒక్కరిని

పేరుపేరునా పిలిచి కలుస్తానని అన్నారు జగన్.



2లో..

## సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట

రెండు వారాలపాటు

చర్యలు నిలిపివేత

హైకోర్టు ఆదేశాలు


2లో..

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

మనమే ఐదు సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలి

బిజెపి అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణలో కేంద్రమంత్రి వర్మ

పార్టీ కోసం తనవంతుగా కష్టపడి పనిచేశానన్న పురందేశ్వరి


2లో..

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్


2లో..

# కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి

ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి

బిజెపిలో పాత, కొత్త భేదం లేదు

స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం

యువత ,మహిళలు పార్టీలోకి రావాలి

కాంగ్రెస్ ఫేక్ యూనివర్సిటీని ఎదుర్కొంటాం

బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు

బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మా చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.


2లో..

# పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్

ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి

ఇకముదు ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి

గతంఓ ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి

ప్రమాదస్థలిని పరిశీలించి....అధికారులతో సిఎం సమీక్ష

ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు.

ఉదయం న్యూస్

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం




విజయవాడ: డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బీజేపీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. మంగళవారం విజయవాడ బీజేపీ కార్యాలయంలో శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడారు. ఏపీ బీజేపీ రథసారథిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పార్టీ కోసం ఎంతో పనిచేశారని శ్రీనివాస వర్మ కొనియాడారు. తాను ఎంపీగా, కేంద్రమంత్రిగా పురంధేశ్వరి సహకారంతో ఎదిగానని ఉద్ఘాటించారు. పీవీఎన్ మాధవ్ కూడా నిత్యం పార్టీ కోసం పని చేస్తారని అన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు కూడా పార్టీ కోసం పరితపించే వారని గుర్తుచేసుకున్నారు. అప్పటి నాయకులకు చలపతిరావు సేవల గురించి తెలియదని చెప్పారు. 1980 నుంచి 1986 వరకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి చలపతిరావే అని గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్ కూడా సొంతంగా ఎదిగారని కొనియాడారు. మాధవ్ ఏపీ బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసేలా పీవీఎన్ మాధవ్ చూడాలని కోరారు. కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడి.. వారి సమస్యలు పరిష్కరించేలా మాధవ్ పని చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచించారు. ఇకపోతే రాజకీయాల్లో స్వలాభాపేక్ష ఏ రోజూ తాను చూసుకోలేదని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి చెప్పారు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. తన రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదన్నారు. తనను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని తాను ఆశిస్తున్నానని ఎంపీ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికయ్యారు. బీజేపీ జెండాను మాధవ్‌కు ఇచ్చి.. పార్టీ బాధ్యతలను పురంధేశ్వరి అప్పగించారు. మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పురందేశ్వరి మాట్లాడారు. '2013లో బీజేపీలోకి నేను వచ్చాను. బీజేపీలోకి వచ్చిన నాటి నుంచి నాకు పార్టీ గౌరవం ఇస్తోంది. అన్ని విధాలుగా నాకు గౌరవం ఇచ్చిన పార్టీకి కృతజ్ఞతలు. పీవీఎన్ మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట యోధులు. చలపతిరావు నుంచి పట్టుదల, ఎలా ముందుకు వెళ్లాలో నేర్చుకున్నాను. వెంకయ్య నాయుడు నుంచి చనువు, చొరవ నేర్చుకున్నాను. ఏపీ బీజేపీకి జీవితం అంకితం చేసిన నాయకుల నుంచి నేను చాలా నేర్చుకున్నా. నన్ను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలు ఇరువురికి నా ధన్యవాదాలు' అని రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి చెప్పారు. కార్యకర్త సహకారం లేకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలవడం సాధ్యం కాదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా రెండేళ్లల్లో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేశా. నాకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించా. స్వలాభాపేక్ష ఏ రోజూ నేను చూసుకోలేదు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. నా రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఒకొక్క మాట ఆచితూచి మాట్లాడాలి' అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సూచించారు. గత రెండేళ్లుగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి పని చేసిన విషయం తెలిసిందే.

# పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం



రాజమండ్రి: పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని.. ఈ కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకటో తేదీన పింఛన్లు ఇవ్వటం వల్ల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. నూటికి 13 మందికి పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. ఏపీని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని అన్నారు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. 'అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం.. ఆదాయం పెంచుతామని' వెల్లడించారు. పెరిగిన ఆదాయం పేదలకు పంచి అభివృద్ధికి ఖర్చు పెడతామని చెప్పుకొచ్చారు. తన తల్లి పడిన కష్టం ఏ మహిళకూ ఉండకూడదని ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు చంద్రబాబు. ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పింఛన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు సేవా భావంతో ఉండాలని సూచించారు. పింఛన్ల పంపిణీలో పేదవారిని చులకనగా చూస్తే సహించనని హెచ్చరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కష్టపడుతున్నానని తెలిపారు. మానవత్వంతో దివ్యాంగుల కోసం 12 రెట్లు పింఛన్లు పెంచామన్నారు. రాజకీయ ముసుగు వేసుకొని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించనని వార్నింగ్ ఇచ్చారు. ఎన్డీయే కార్యకర్తలు దగ్గరుండి మరీ లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ పరిశీలించాలని ఆదేశించారు. 'డ్రగ్స్, గంజాయి విక్రయించే వారి తాట తీస్తా. ఆడబిడ్డపై చేయివేసే వారికి అదే చివరి రోజు. రౌడీయిజాన్ని సహించను' అని తీవ్రంగా హెచ్చరించారు. 'సాధారణ కుటుంబంలో పుట్టి దేవుని కృప వల్ల అంచెలంచెలుగా అభివృద్ధి చెందాం. డాక్టర్ అంబేడ్కర్ సాధారణ కుటుంబం నుంచి జన్మించి తరతరాలు గుర్తుండే రాజ్యాంగాన్ని రచించారు. లక్ష బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నాం. రూ.10లక్షల కోట్ల అప్పులు తీర్చాలని' అన్నారు. పోలవరాన్ని వైసీపీ భ్రష్టుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని 2027కి పూర్తి చేసే అదృష్టం దేవుడు తనకే ఇచ్చారన్నారు. డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. గోదావరి పుష్కరాలు మూడోసారి తానే చేయబోతున్నానని.. కనీవినీ ఎరగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రౌడీలు వస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పాయకరావుపేట హాస్టల్‌లో సరిగ్గా భోజనం పెట్టని ఉద్యోగులను సస్పెండ్ చేశామన్నారు. వివేకా మృతిపై ఆయన కుమార్తె అనుమానం వ్యక్తం చేస్తే గొడ్డలి పోటుగా నిర్ధారించామని అన్నారు. రౌడీషీటర్‌ను పలకరించటానికి జగన్ వెళ్లి రౌడీయిజం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ కారు కిందపడి చనిపోతే కుక్కను లాగినట్టు పక్కన లాగి పాడేశారన్నారు. 'నా జీవితంలో నేను ఎక్కడా ఎవర్ని కొట్టలేదు, నాపై కేసులు లేవు. ప్రజలను కాపాడేందుకు నేరస్తులతో రాజకీయ పోరాటం చేస్తున్నా. నేరస్తులకు ఓటు వేసి గెలిపిస్తారా' అని సీఎం ప్రశ్నించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆగస్టు 15 నాటికి నూరు శాతం సేవలు అందిస్తామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది తలసరి ఆదాయం రూ.30వేలు పెంచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట




అమరావతి: సింగయ్య మృతి ఘటనలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. జగన్‌తో పాటు ఇతరులపై నమోదైన కేసులో ఏపీ హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది. ఈ కేసులో రెండు వారాల పాటు తదనంతర చర్యలు తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ జగన్ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. తమ వద్ద ఉన్న వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలు కోర్ట్ ముందు ఉంచేందుకు రెండు వారాలు సమయం కావాలని కోర్టును అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. అయితే ఇప్పటికే ఈ కేసును బీఎన్ఎస్ కింద 105 సెక్షన్‌కు మార్చారని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. అందువల్ల తదనంతర చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోర్టును జగన్ తరఫు న్యాయవాదులు కోరారు. దీంతో రెండు వారాల పాటు తదనంతర చర్యలపై హైకోర్టు స్టే విధించింది. కాగా, ఇటీవల మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వృద్ధుడు మృతిచెందాడు. జగన్ ప్రయాణిస్తున్న కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. తొలుత జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడు చనిపోయాడని వార్తలు వచ్చినప్పటికీ నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే సింగయ్య పడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో జగన్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టును జగన్ ఆశ్రయించారు. తమపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది.

# కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం



హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

# పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్



సంగారెడ్డి: పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవాలన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి




హైదరాబాద్: ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరఫున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ గారికి చిన్న విన్నపం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలో తోట్లపల్లె పంచాయతీలో నూతనంగా ఏర్పాటు అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం పాఠశాల అభివృద్ధికి మీరు చేసిన కృషి వెలకట్టలేనిదని మా చిన్న విన్నపాన్ని కూడా తీసుకోవాలని పలువురు ఈ ప్రాంత ప్రజలు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. గతం లో తెలుగుదేశం ప్రభుత్వంలోనే శంకుస్థాపన చేశారు. మరలా తిరిగి తెలుగుదేశం ప్రభుత్వంలోనే స్కూలును ప్రారంభిస్తుండటం సంతోషదాయకం పేర్కొంటున్నారు. అయ్యా ఎం ఎల్ ఏ సారుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం పాఠశాలలో చదువుకోవాలి అనుకుంటే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. మంచి ఆలోచనే ఐతే... ఆన్లైన్ దరఖాస్తు ఎప్పుడు చేసుకోవాలి అనేది అధికార యంత్రాంగం ఒకరోజు ప్రెస్ నోట్ రిలీజ్ చేసి అంతటి తో వదిలేస్తారు. కొద్దిరోజుల పాటు వీటిని ప్రచారం చేయలేకపోవడం వల్ల మహా గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల చేరిక అనేది చాలా తక్కువగా ఉంది. దాదాపు 500 మంది విద్యార్థులు చదువుకునే వసతులు ఉన్నప్పటికీ కేవలం 120,200కే మన జిల్లాలో పరిమితం అవుతున్నారు. దానికి తోడుగా కేవలం ఎస్సీ, బీసీ విద్యార్థులకు లిమిట్ పెట్టడం అనేది ఒక ఎత్తు ఓసి విద్యార్థులకు కేవలం ఒకటి రెండు సీట్లకే పరిమితం చేయడం అనేది చాలా బాధాకరమైన విషయం అంటున్నారు. విద్యకు కుల మతాలు ఏమిటి? మహా గురుకుల పాఠశాలలో చదువుకోవాలని ఆసక్తి ఉన్న ఏ కుల విద్యార్థులైనా కూడా ఉచితంగా చదువుకునే దానికి అవకాశం కల్పించాలి. విద్యలో కూడా కులాల వారీగా సీట్లను కేటాయించడం అనేది చాలా దుర్మార్గమైన చర్య అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఓపెన్ ఆన్లైన్ పెట్టండి ఎవరైనా చదువుకోవాలనుకునే వాళ్ళు దరఖాస్తులు చేసుకుంటారు ఓసిగా కావచ్చు, బీసీ కావచ్చు, ఎస్సీ కావచ్చు, మైనార్టీస్ కావచ్చు,ఎవరైనా కావచ్చు ప్రభుత్వ గురుకులంలో చదువుకోవాలి అనుకుంటే చదువుకోనీయండి తప్పేముంది. వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకోవడం కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని 500 మంది విద్యార్థులు చదువుకునేటువంటి అవకాశం ఉన్న పాఠశాలలో చేరనివ్వండి 120,200 కి ఎందుకు పరిమితం చేయాలి ప్రజల యొక్క ఆలోచన బ్రహ్మంగారిమఠం మండలంలోని విద్యార్థులకు కుల మతాలకు అతీతంగా ఎవరైనా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోకున్న పరవాలేదు. మన మండలంలోని గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించవచ్చు అనేటువంటి ఒక ప్రత్యేకమైన జీవో తీసుకురావడం వలన విద్యార్థులు మంచి విద్యను అభ్యసించేందుకు అవకాశం ఉంటుంది. ఇది కేవలం మీ వల్లే సాధ్యమవుతుందని ప్రజలకు గట్టి నమ్మకం...

## ఘనంగా తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య జన్మదిన వేడుకలు

**కౌతాళం ఉదయం న్యూస్ ::**




తెదేపా కార్యాలయం నందు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా చూడి ఉలిగయ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా కార్యాలయం నందు కేక్ కట్ చేస్తూ సంబరాలు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాఘవేంద్ర రెడ్డి కుమారులు రాకేష్ రెడ్డి, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ వెంకటపతిరాజు,సౌద్రి బసవరాజు,కాత్రికి చంద్రన్న, బదినేహాళ్ సొసైటీ బ్యాంకు ఛైర్మన్ మారెప్ప యువ నాయకులు సతీష్ నాయుడు సురేష్ నాయుడు పాల్గొనడం జరిగినది. అదే విధంగా హాల్వి సిద్దప్ప జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామలింగ రాజానందు,ముకన్న,గిరి, తిక్కయ్య ,మల్లయ్య, జనసేన రామాంజినేయులు,నరసింహ,శ్రీధర్, రసూల్,సన్నప్ప,మల్లేష్ పూజారి,చిన్న సిద్దయ్య, కాసుల నరసయ్య,శివ,గోపాల్, కకమ్ రామాంజినేయులు,అమ్ముమలి,బద్రి, నరసప్ప,ఎరిగేరి బసవరాజు,గిడ్డయ్య, లింగేష్ మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వైసిపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి ఎంపిక

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



వైసిపి కర్నూలు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శిగా బొందిమడుగుల ముడియాల ఈశ్వర్ రెడ్డి ను నియమిస్తూ మంగళవారం వైయస్సార్సిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు విడుదల అయ్యాయి. మండలంలోని బొందిమడుగుల గ్రామానికి చెందిన ఎం.ఈశ్వర్ రెడ్డి వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. ఈశ్వర్ రెడ్డి సేవలను గుర్తించి వైసిపి కర్నూలు జిల్లా స్పెషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎంతో కీలకమైన సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా తనను నియమించిన మాజీ సీఎం,పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు. అలాగే తనకు పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికు,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో,దేశంలో అధికారంలో ఉన్న పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి,వైసిపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కార్యకర్తలకు పార్టీ కట్టుబడి ఉంటుంది : ఎమ్మెల్యే జూలకంటి

### ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**కారంపూడి, ఉదయం న్యూస్, జూలై 01:**




కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కారంపూడి మండలం, నరమాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మదరాజు రవికుమార్ మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న రవికుమార్ కుటుంబ సభ్యులకు మంగళవారం కారంపూడి లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రమాద భీమా రూ. 5 లక్షల నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తల కష్టాలను ఎరిగి, నిత్యం వారి అభ్యున్నతి కోసం పార్టీ అధినేత చంద్రబాబు పరితపిస్తూ ఉంటారని అయన అని అన్నారు. . పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను ఆపత్కాలంలో భీమా ద్వారా ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కొంతమేరకు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొరటాల సత్యనారాయణ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం: సిపిఎం

**ఉదయం న్యూస్ రాజుఆత్మకూరు :**




సిపిఎం పార్టీ అగ్ర నాయకుల్లో ఒకరైన కొరటాల వారి ఆశయాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుకు తీసుకువెళ్లాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు , వి. యేసు రత్నం, నరసింహ నాయక్ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ లు కోరారు. మంగళవారం పట్టణంలోని డాక్టర్ ఏ ధనుంజయ మీటింగ్ హాల్ నందు కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమృత లూరు మండలం ప్యాపరు గ్రామంలో పిచ్చయ్య, శేషమ్మలకు భూస్వామ్య కుటుంబంలో జన్మించారన్నారు. పుట్టింది భూస్వామ్య కుటుంబంలోనైనా పెరిగింది ప్రజల మధ్య పని చేసింది శ్రామిక జనం కోసం హైస్కూల్లో డి టెన్షన్ విధానానికి వ్యతిరేకంగా 11 రోజులు విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించారు. ఆయన వయస్సు పెద్దది సీనియర్ కమ్యూనిస్టు అయిన జూనియర్లతోనూ యువతి యువకులతోను కలిసిపోయే వారు ఆయన క్షేత్రస్థాయి నుంచి పైకి ఎదిగి వచ్చిన నాయకుడన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీ వైపు రాజకీయాల వైపు ఆకర్షితులై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని రైతు చేనేత రంగాల్లో పోరాట యోధుడిగా కొరటాల ఎనలేని కృషి చేశారని 1952లో తెనాలి ఎంపీగా పోటీ చేసి కేవలం 1100 స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓడిపోవడం జరిగింది. తరువాత 1962, 1978లో రేపల్లె శాసనసభ్యులుగా గెలిచి ఉమ్మడి రాష్ట్రంలోని కష్టజీవులు సమస్యలను చట్టసభలో గల నాయకుడు అని అన్నారు. విప్లవోద్యమానికి అంకితమై పని చేసేందుకు ఆయన స్ఫూర్తి ఈ తరానికి ఎంతగానో తోడ్పడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ , నాయకులు మా భాష,డి రామ్ నాయక్, ఏ సురేంద్ర, కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు,నాయకులు దినేష్, సామేలు, పుల్లయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సి హెచ్ ఆర్ డి ఫౌండర్ శివారెడ్డి ఆకస్మిక మృతి

### పలువురు ఎన్జీవో ప్రతినిధులు ప్రజా సంఘాలు సంతాపం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ వ్యవస్థాపకులు, పలు స్వచ్ఛంద సంస్థల సలహా ప్రతినిధి పుత్తా శివారెడ్డి మంగళవారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు శివారెడ్డి మృతి పట్ల పలు ఎన్జీవో ప్రతినిధులు , ప్రజా సంఘాల నేతలు సంతాపం తెలిపారు. కర్నూలు ఉమ్మడి జిల్లాల కలెక్టర్ రాజు ప్రారంభించిన స్వయం సహాయక సంఘాల ఏర్పాటులో కీలకపాత్ర వహించారు. రాయలసీమ జిల్లాలలో త్రాగు సాగునీటి పనులను పొదుపుగా వాడి భూగర్భ జలాలను పొదుపు చేసే విధానాన్ని తెలియజేశారు. అడవులలోని వన్నె మృగాలు, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కొరకు గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాల్లో కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించారు. మానవ హక్కుల సాధన కోసం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల సాధన కోసం దళిత వేదిక ఏర్పాటు చేశారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా భూ పోరాటం చేసిన యోధుడు శివారెడ్డి. గ్రామీణ పట్టణాభివృద్ధి తోపాటు మురికివాడలలో జీవనోపాదులు మెరుగుపరచడం కోసం ప్రజల భాగస్వామ్యంతో, గ్రామీణ ప్రాంతాల ప్రజల సలహాలతో సమావేశమై ఎన్నో ప్రాజెక్టులను ప్రభుత్వానికి అందజేసిన ఘనత సి హెచ్ ఆర్ డి సంస్థకే ఉంది. వివిధ రంగాలలో నైపుణ్యత కలిగిన వ్యక్తులతో సమావేశపరిచి గ్రామ వనరుల వినియోగం, నాయకత్వ లక్షణాలను గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. చాగలమర్రి మండలంలో బాల కార్మికుల నిర్మూలన కోసం బాలల కమిటీలు, వెట్టిచాకిరి చేస్తున్న వారిని విముక్తి చేసి వారి జీవనోపాధికై ప్రభుత్వం నుండి సహాయం అందించడం సి హెచ్ ఆర్ డి ప్రత్యేక కార్యక్రమం . ఆయన ఆకస్మిక అభివృద్ధి పట్ల సీనియర్ జర్నలిస్ట్, లార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి, చెన్నకేశవ, మధు, పలు గ్రామాల నాయకులు సంతాపం తెలిపారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాడైనా అంబేద్కర్ వాదిగా, గౌతమ బుద్ధుని సిద్ధాంతాలను ఆచరించిన వ్యక్తిగా, ప్రజల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని వారు కొనియాడారు.

## జొన్నగిరి గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం

### ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు.

**తుగ్గలి:ఉదయం న్యూస్**




తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం యందు మంగళవారము రోజున పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శి పద్మావతి, వీఆర్వో కాశీ రంగస్వామి మరియు జొన్నగిరి రైతు సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలం వ్యవసాయ అధికారి అన్నదాత సుఖీభవ గురించి రైతులకు వివరించారు. అలాగే కౌలు కార్డుల యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించి ఎవరైనా పొలాలను కౌలుకు చేసుకునేవారు ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు విఆర్ఓ లను కలిసి కౌలు కార్డ్స్ తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే పంటల యొక్క స్థితిగతులను మరియు రైతులకు పంటల యొక్క సస్య సంరక్షణ చర్యల గురించి వివరించారు. అలాగే ప్రభుత్వం నుంచి సబ్సిడీ కింద వస్తున్న వేరుశనగ విత్తనాలను తీసుకోవాలని తెలియజేశారు. ఏ రైతైనా డీలర్లు దగ్గర నుంచి విత్తనాలు,పురుగు మందులు కొనుగోలు చేస్తే రైతులు వారి దగ్గర నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. అలాగే పిఎం కిసాన్ పెండింగ్ లిస్టు వచ్చినది పెండింగ్ లిస్టులో ఉన్న రైతులు తక్షణమే రైతు సేవ కేంద్రం దగ్గరకు వచ్చి మీ యొక్క డీటెయిల్స్ రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి వెళ్ళవలెను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీనారాయణ,విఏఏ వెంకటేష్, వీహెచ్ఏ భార్గవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి : సీఐటీయూ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ: అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి. బాల వెంకట్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకురాలు రాజ్యలక్ష్మి లు మాట్లాడుతూ అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని 42 రోజులు సమ్మె సందర్భంగా సమ్మె శిబిరాల దగ్గరికి వచ్చి టిడిపి నాయకులు అంగన్వాడీలకు హామీ ఇచ్చారని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని అట్లాగే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారన్నారు. కానీ తల్లికి వందనం ఏ ఒక్క అంగన్వాడీ టీచర్ కు పడలేదని అప్లై చేస్తే గవర్నమెంట్ ఉద్యోగస్తులుగా చూపిస్తుందని కానీ వారిని గవర్నమెంట్ ఉద్యోగస్తులుగా చూపిస్తే మాకేం అభ్యంతరం లేదు కానీ కనీసం వారికి గవర్నమెంట్ ఉద్యోగులకు కల్పించే బెనిఫిట్స్ కల్పించాలన్నారు. అంగన్వాడీలకు పనిభారం తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోగా అంగన్వాడీల పై పని భారం పెంచారన్నారు. ఈ కేవైసీ అప్పగించడం వల్ల అంగన్వాడీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అలాగే సెల్లులు పనిచేయకపోవడం వల్ల సొంత సెల్ఫోన్స్ వాడుతున్నారని అలాగే వేతనాలు కూడా రెండు నెలలు పెండింగ్ ఉన్నాయని వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు లక్ష్మీ సౌజన్య, పెద్దక్క, భానుమతి, భారతి గాంధీ తో పాటు ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## పలువురు ఉద్యోగుల ఉద్యోగ విరమణ

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

శ్రీశైలం దేవస్థానము నందు విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉద్యోగులు వయసు రీత్యా ఉద్యోగవిరమణ చేయడం జరిగింది. పి. మార్కండేయశాస్త్రి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు, కె. కృష్ణారావు, రికార్డు అసిస్టెంట్, టి.వి. రమణ, హెల్పర్, మరియు శ్రీమతి జె. మరియమ్మ, స్వీపర్ వారు ఈ రోజు ఉద్యోగవిరమణ చేసినవారిలో ఉన్నారు. కాగా పి. మార్కండేయశాస్త్రి, సుమారు 43 సంవత్సరాలపాటు, కె.కృష్ణారావు 27 సంవత్సరాలు,టి. వి. రమణ 36 సంవత్సరాలు, శ్రీమతి జె. మరియమ్మ 34 సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సత్కారంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరిదాసు, దేవస్థాన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.వి. సుబ్బారెడ్డి, అర్చకస్వాములు ఉద్యోగ విరమణ చేసే సిబ్బందికి శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు మరియు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను పలు అధికారులు, సిబ్బంది కొనియాడారు.

# అన్ని రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకం కావాలి.

ఉదయం న్యూస్ వనపర్తి.

అన్ని పార్టీలలోని అగ్రకుల పెత్తందారులు తెలంగాణ సాధించుకున్నప్పుడు పేద అణగారిన వర్గాలొక్కటై తమ రాజ్యాన్ని ఎందుకు స్థాపించకూడదు.?.ఇది తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు అన్ని రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకం కావాలి.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన ఉద్యమ సమయంలో ప్రధాన ఎజెండా రాష్ట్ర సాధన అనుకొని సబ్బండ వర్గాలు ఏకమై పోరాటం చేస్తేనే తెలంగాణ రావడం జరిగింది కానీ ఒకటి రెండు పార్టీల కృషి లేదా మెప్పు తో కాదు. అంతెందుకు 1969 నుండి విద్యార్థి ప్రజా సంఘాలు అనేకం కూడా పోరాటం చేయడం వేలాదిమంది ప్రాణ త్యాగం చేసిన చరిత్ర ఈ తెలంగాణ రాష్ట్రానిది. తెలంగాణ మాదిరిగానే ఈ దేశంలో రాష్ట్రాలను కోరుతూ సాగిన పోరాటాలలో కూడా అమరులైన వాళ్ళు ఉన్నారు అంతేకాదు పాత రాష్ట్రాలలోనూ ప్రజల దైనందిన సమస్యల పరిష్కారం పాలకులతో సాధ్యం కానప్పుడు ఉద్యమాలు పోరాటాలు వేదికలైన సందర్భాలు మనకు తెలుసు. అందుకే ప్రాంతాలకు అతీతంగా తమ అస్తిత్వం, హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, రాజ్యాంగబద్ధమైన పాలన పరిపాలనలో వాటా సమానత్వ సాధన కోసం ఆనాటి నుండి నేటి వరకు పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఆ పోరాటాలను సా కారం చేయాలంటే మరింత ఉధృతంగా ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులు కలిస్తే తప్పకుండా సాధ్యమవుతుంది. ఎందుకంటే 10 నుండి 15% కూడా లేనటువంటి ఆధిపత్య కులాల చేతిలో ఈ దేశ పరిపాలనంతా నిర్బంధించబడ్డది కనుక .ఇక ఈ దేశంలో ఉన్నటువంటి ముస్లిం లు సుమారు 20 కోట్లు అని కొన్ని గణాంకాలు తెలియజేస్తుంటే అంతకంటే అల్ప సంఖ్యాక వర్గాలను కూడా మైనారిటీలు అననప్పుడు ముస్లింలను మైనారిటీలు అనడం ఏమిటి అనే కొత్త వాదన ఇటీవల తెరమీదకి వచ్చింది అందుకే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలు తో అంటే ముస్లింలు కూడా అంతర్భాగమని గుర్తించాలని కొన్ని పార్టీలు విశ్లేషకులు ప్రతిపాదిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక అశ్విత్వాన్ని ఆధారంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా ప్రయోగాత్మకంగా ప్రారంభమవుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీల పేరుతో రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల దైనందిక సమస్యలతో పాటు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూనే రాజ్యాధికారంలో వాటా కోసం స్పష్టమైనటువంటి చట్టాన్ని సాధించుకోవడానికి ఎవరి దామాషా ఎంతో వాళ్లకు అంతస్థాయిలో అధికారాన్ని దక్కించుకోవడానికి పోరాటం చేయాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు కచ్చితంగా ఐక్య ఉద్యమాలు చేయాల్సినటువంటి అవసరం ఉంది.ఇప్పటివరకు ఏ కులానికి ఆ కులం లేదా ఏ వర్గానికి ఆ వర్గం పోరాటం చేసి తమకంటూ కొన్ని పాఠశాలలు హాస్టల్స్ మినిమం సౌకర్యాలను కల్పించుకోవడం జరిగింది కానీ కులాల వారిగా ఈ సమాజాన్ని విభజన చేయడం సరైనది కాదు అనేది స్పష్టమైనటువంటి ఆధునిక వాదన. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కులాల వారిగా పాఠశాలలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది దానివల్ల సమానత్వం సాధించబడకపోగా మరిన్ని వైశమ్యాలు వివక్షతలు అసమానతలు అంతరాలు ఏర్పడే ప్రమాదం ఉన్నది. ఈ ప్రమాదాన్ని అరికట్టి 1966 లో విడుదల చేసినటువంటి ప్రొఫెసర్ డిఎస్ కోటారీ తన నివేదికలో ఒక ప్రాంతంలో నివసించే అన్ని వర్గాల ప్రజల పిల్లలు ఆ ప్రాంతంలో ఉండే పాఠశాలలోనే చదవగలిగే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని తద్వారా అనేక అంతరాలు అసమానతలు వివక్షతలు ఉన్నటువంటి ఈ దేశంలో సమానత్వాన్ని కొంతవరకైనా సాధించడానికి అవకాశం ఉంటుందని చేసిన సిఫారసు నామమాత్రంగా కూడా ఈ దేశంలో ప్రారంభం కాలేదు. పాలకుల యొక్క ఆధిపత్య ధోరణి కారణంగా ఈ దేశంలో సమానత్వం సాధ్యమైతే తట్టుకోలేని అనేక రాజకీయ పార్టీలు అధికారంలోకి ఏ రాజకీయ పార్టీ వచ్చిన ప్రతిపక్షంలో ఏ రాజకీయ పార్టీ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కూడా ఒకే తానులోని ముక్కల్లాగా వ్యవహరించినాయి కనుక అసమానతలను కొనసాగించాలని ఆధిపత్య వర్గాల చేతిలో రాజ్యముండాలని ఆశించినారు కనుక కామన్ స్కూలును విద్యకు కేంద్రం 10 శాతం రాష్ట్రాలు 30% కేటాయించాలని చేసిన మరొక సూచన కూడా ఇప్పటికీ దేశంలో నామమాత్రంగా మిగిలిపోయింది. కేరళ ఢిల్లీ వంటి రాష్ట్రాలలో 24,25% నిధులు విద్య కేటాయించబడుతుంటే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆరు ఏడు శాతంతో సరిపెట్టుకోవలసి వస్తున్నది ఇక మిగతా రాష్ట్రాల పరిస్థితి కూడా దాదాపుగా అదే స్థాయిలో ఉన్నది. ఎప్పుడైతే ప్రభుత్వ విద్యా వైద్యరంగాలు కునారిల్లిపోతాయో దానివల్ల నష్టపోయేది ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలే అనే విషయం గుర్తించాలి. పంచవర్ష ప్రణాళికలు బడ్జెట్ ద్వారా కేటాయిస్తున్నటువంటి నిధులు సామాన్య పేద వర్గాలు 90% ఉంటే కేవలం 10 శాతం కూడా కేటాయించడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో ఈ దేశ సంపద ఎవరి పాలవుతున్నదో అర్థం చేసుకోవచ్చు. అందుకే శ్రమ ఎవడిదిరో సిరి ఎవడిరో అనే పాట కొన్ని దశాబ్దాల క్రితమే ఈ తెలుగు నేల మీద ప్రారంభమైనది, ఆలోచింపజేసినది.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీల పుట్టుకు ఆవశ్యకత ఏమిటి

ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఆవిర్భావ సమయంలో మెజారిటీ పేద వర్గాల అండతోనే రాష్ట్రాన్ని సాధించుకున్న విషయం మనందరికీ తెలుసు కానీ ఆ రోజు కొందరు మా వాటా ఏమిటి తెలంగాణ వస్తే అని అడిగినప్పుడు స్పష్టమైనటువంటి సమాధానం దాటవేసినారు. ఇవ్వాల మళ్ళీ తిరిగి మా వాటా ఏమిటి అని అడుక్కోవలసినటువంటి దుస్థితి ఈ రాష్ట్రంలో తద్వారా ఈ దేశంలో కూడా ఏర్పడిందని మనం గమనించవలసి ఉంటుంది. ప్రజలను యాచకులుగా బానిసలుగా మార్చినటువంటి పాలకులు కొన్ని హామీలు వాగ్దానాల పేరుతో అధికారాన్ని మాత్రం దత్తత చేయకుండా నామినేటెడ్ పోస్టులలో కూడా పాలకుల యొక్క వర్గానికి ప్రాధాన్యతనిచ్చిన సందర్భం తెలంగాణలోనూ ఇతర కొన్ని రాష్ట్రాలలో మనం గమనించవచ్చు.అంటే



పాలకుడు ఎవరైతే ఆ వర్గం వారికే పదవులు కట్టబెడతారు అనేది జగమెరిగిన సత్యం మరి అలాంటప్పుడు అశేష పేద వర్గాలకు రాజ్యాధికారంలో వాటా ఉండకూడదా? నామినేటెడ్ పోస్టులు అనుభవించకూడదా? అది జరగాలంటే అధికారంలో బహుజన వర్గాలు ఉండాల్సిన అవసరం ఉంది అప్పుడు మాత్రమే విశేష సంఖ్యలో%ఙ% ఉన్నటువంటి బహుజనులకు కొంతవరకైనా రాజ్యాధికారంలో పలాలను అనుభవించే అవకాశం ఉంటుంది. రాజ్యాంగబద్ధంగాను నైతికంగాను పాలకులు ఆధిపత్య వర్గాలు ఆలోచించినప్పుడు మెజారిటీ వర్గాలు తమకు రాజ్యాధికారంలో వాటా లేనప్పుడు కచ్చితంగా ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తూనే ఉంటారు ప్రస్తుతము జేఏసీ ద్వారా చేయవలసినటువంటి కార్యక్రమాలలో ఒకటి రాజ్యాధికారంలో వాటా కోసం పోరాటం సుదీర్ఘంగా కొనసాగిస్తూనే, మరొకటి సామాజిక రాజకీయ ఆర్థికపరమైనటువంటి వివక్షతలను అంతం చేయడానికి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను చిప్పికొట్టడానికి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద పరిష్కారం కోసం ఎక్కడికక్కడ పోరాటాలు చేయడానికి ఈ జేఏసీలు ఎంతో తోడ్పడతాయి. ఈ ఆలోచనతో ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా రాష్ట్ర %ంఎ,ర్,ఎఎ..ఋఎ%.ప్రారంభమైనట్లుగా తెలుస్తుంది. రాజకీయ పార్టీలలో కొనసాగుతున్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందినటువంటి వాళ్ళు తమ అస్తిత్వం కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయవలసినటువంటి అవసరం ఉంది. తమ యొక్క ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడం కూడా అంతే అవసరము రాజకీయ పార్టీ ప్రలోభంతో రాజకీయ పార్టీ పేరుతో బానిసత్వానికి పెట్టి చాకిరికి సిద్ధపడితే అక్కడ ఆ వర్గాలే కోల్పోతాయి ఇంత వరదాకా ఈ దేశంలో జరిగింది అదే. మెజారిటీ 90% సామాన్య పేదలు అట్టడుగు ఆదివాసి విభిన్న వర్గాలకు చెందిన వాళ్లు ఉన్నప్పటికీ గెలుపు గుర్రాలుగా ఉన్నత వర్గాలు మాత్రమే ఎందుకు కొనసాగుతున్నారు? మెజారిటీ ప్రజల ఓట్లు ఆ వర్గాలకు ఎందుకు పడుతున్నాయి? అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అంటే ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వాళ్లే ఉన్నత వర్గాలకు తాబేదారులుగా బానిసలుగా అమ్ముడు పోతూ యాచకులుగా మారుతూ అధికారాన్ని వాళ్ళ పాదాల దగ్గర తాకట్టు పెడుతున్నారు కనుకనే బహుజన ఉద్యమం ఇంతవరకు నీరు కారింది. ఇప్పుడు ప్రత్యేకంగా ఏసీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ఐక్య కార్యాచరణ పేరుతో కనుక కొనసాగితే కేవలం తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాదు దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ ఈ ఉద్యమం ప్రయోగాత్మకంగా కార్యాచరణ ప్రకారంగా కొనసాగినట్లయితే కచ్చితంగా రాజ్యాధికారానికి సంబంధించి పార్లమెంటు ఆయా వర్గాల దామాషా ప్రకారం చట్టం చేయాల్సిందే. భారత రాజ్యాంగం మనకు ఒక న్యాయాన్ని ధర్మాన్ని మార్గాన్ని హక్కు లను చూపింది అదే రాజ్యాంగం ద్వారా బాగుపడ్డవాళ్ళు తమ వర్గ ప్రయోజనం కోసం మాత్రమే పని చేసినారు కానీ తాడేత పీడిత జాతుల విముక్తి కోసం పనిచేయలేదు అందుకోసమే ఆ వర్గాలకు చెందిన వాళు ్ళ రాజ్యాంగ ఆయుధాలను ఒక్కొక్కటి వెతికి పట్టుకొని యుద్ధం చేస్తే ఈ తెలంగాణలో తెలంగాణ రాజ్య సింహాసనం బహుజనుల సాధ్యమవుతుంది అని అనేక మంది రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు పూలే అంబేద్కర్ కాన్సిరాం చూపినటువంటి మార్గంలో ఎస్సీ ఎస్టీ బీసీల ఉద్యమాన్ని నడిపించడం ద్వారా ఆ వర్గాలకు దక్కాల్సిన రావలసిన సమస్త రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేస్తూనే అంతుమంగా రాజ్యాధికారం కోసం యుద్ధం ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఆలస్యమైనటువంటి ఈ ఆలోచనను వేగవంతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడం ద్వారా ఎక్కడికక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య కార్యాచరణ కమిటీలను నిర్మాణం చేసుకోవడం ద్వారా భావజాల వ్యాప్తిని విశ్వవ్యాప్తం చేయాల్సినటువంటి అవసరం ఉంది. విజ్ఞానంలో చదువులో ఆలోచనలో ఆవేశంలో భావావేశంలో అన్ని రంగాలలో ముందున్నటువంటి ఈ అట్టడుగు వర్గాలకు చెందిన వాళ్ళు కేవలం కులం డబ్బు అనేటువంటి రెండు అంశాలలో మాత్రం పోటీని తట్టుకోనంత మాత్రాన ఇవాళ రాజ్యాధికారానికి దూరంగా విసిరివేయబడుతున్నారు అనే మౌలిక సత్యాన్ని తెలుసుకోవాలి. హక్కులకై పోరాడుతూనే ప్రాతినిధ్యాలకు పనిచేస్తూ ఇటీవల కాలంలో కేవలం 10 శాతం లోపు ఉన్నటువంటి ఈడబ్ల్యూఎస్ వర్గాల కోసం ప్రత్యేకంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించి వెనుకబడిన దళితుల కంటే కూడా ఎక్కువ ర్యాంకు వచ్చినటువంటి అగ్రవర్ణ పిల్లలకు సీట్లు రావడాన్ని బ గమనిస్తే ఏ వర్గాలకు ప్రయోజనం జరుగుతున్నదో ఏ వర్గ ప్రయోజనం కోసం ప్రభుత్వాలు చట్టాలను తయారు చేస్తున్నవో అర్థం చేసుకోవచ్చు.ఆ రకమైనటువంటి తప్పుడు చట్టాన్ని ప్రజల ముందు పెట్టాలన్న అందులోని లొసుగులను న్యాయస్థానంలో సవాల్ చేయాలన్న ఖచ్చితంగా ఐక్య ఉద్యమాలు నిర్మించవలసినటువంటి అవసరం ఉంది. ఎక్కడికక్కడ ప్రశ్నించడం, ప్రతిఘటించడం, సమాచారాన్ని తెలుసుకోవడం, వివరించడం విశ్లేషణ చేయడం బాధ్యతగా ఈ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు వర్గాలు గనుక నిత్య చైతన్యముతో ఉంటే తప్పుడు విధానాలకు పాల్పడే మోసగాళ్లంతా తో క ముడుచుకొని పారిపోతారు, ఎక్కడో ఒకచోట పతనం పరాభవం తప్పదు .. ఈ వ్యాస కర్త సామాజిక రాజకీయ ఉద్యమ నాయకులు...

# బీసీ సంక్షేమ హాస్టల్స్ లో నిత్యవసర సరుకుల పంపిణీకి టెండర్ విదానం ద్వారా అమలు చేయాలి.

ఉదయం న్యూస్ వనపర్తి




బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి....

సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖజానాజిమ్ అలీ అప్సర్ ను బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవిందు చారి ఈ సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వినతిలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ జనరల్ హాస్టల్ లకు నిత్యవసర సరుకుల పంపిణీ అయినా కూరగాయలు, చికెన్, గుడ్లు, పాలు, కిరాణం మొదలైన వాటికి టెండర్ విధానాన్ని అమలుచేసి ప్రభుత్వ ఖజానాను కాపాడవలసిందిగా బీసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వినతిలో దన్నోజు అరవింద్ చారి విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి స్పందించి పై అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధనోజు అరవింద్ చారి అన్నారు.

# పట్టణంలో జరిగిన అభివృద్ధి కొనసాగాలంటే బి.ఆర్.ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి.

## 20వ వార్డు పర్యటనలో అధ్యక్షులు పి.రమేష్ గౌడ్.

ఉదయం న్యూస్ వనపర్తి





నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం శ్రేణులను సమాయత్తం చేస్తూ 20వ వార్డులో ప్రజలను కలసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని అండగా ఉంటామని అన్నారు. పట్టణంలో జరిగిన రోడ్ల విస్తరణతో, చెరువుల పునరుద్ధరణ, పార్కుల సుందరీకరణ, విద్యా వైద్యం కోసం ఏర్పాటు చేసిన సంస్థలతో అభివృద్ధితో పాటు సుందరంగా తయారు అయ్యిందని ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి మున్సిపల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసినామా అని ప్రజలు తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉన్నారని అన్నారు. ఇచ్చిన హామీలు ఆసరా పింఛన్లు, మహిళలకు 2500, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లేవని అన్నారు. ప్రజలు మరోసారి కె.సి.ఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నిన్నటి నుండి తిరిగిన వార్డులలో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయదుందుభి మోగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి, వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం. తిరుమల్, రమేష్ నాయక్, స్టార్.రహీమ్, గులాం ఖాదర్ ఖాన్, సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్, వార్డ్ అధ్యక్షులు రవి కుమార్, చంద్రయ్య, ఎర్ర.శ్రీనివాసులు, బొడ్డుపల్లి. సతీష్, నందిమల్ల.రమేష్, ప్యాత.తిరుపతయ్య, ప్రేమ్ కుమార్, ఎ.కె. పాషా, బెంగాలీ.రఘు, మునికుమార్, గోకం.శివ, రామస్వామి, రామ్ చంద్రయ్య, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, నల్లవత్తుల. వెంకట్, ఉందేకోటి.కృష్ణ, తోట.శ్రీను, జావేద్, జానకి రామ్, ఆంజనేయులు, బోయ.లక్ష్మీ, షాహిన్, షాహిద్, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల నూతన భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి, రోడ్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి,ఇతర ముఖ్య నేతలు, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తుర్కయంజాల్ లో మున్సిపాలిటీ లోని మూగనూరు లో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుంటున్నాం.ఆర్టీసీ లో ప్రజా రవాణా వ్యవస్థలో లైఫ్ లైన్ గా ఉండి రిటైర్డ్ అయిన వారికి కమ్యూనిటీ హాల్నిర్మిస్తున్నాందీనికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ నుండి 5 లక్షలు కేటాయించారు.
జిల్లా కలెక్టర్ ద్వారా 10 లక్షలు మంజూరు చేయిస్తాంఎమ్మెల్యే రంగరెడ్డి ఎస్ డి ఎఫ్, నుండి నిధులు కేటాయిస్తారు.జీహెచ్ ఎంసీ జోనల్ కమిషనర్ తో మాట్లాడిన ఇక్కడ ఉన్న డ్రైనేజీ నాళా సమస్య పరిష్కారం చేస్తాం.ఇక్కడ రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలిఅధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.ఆరోగ్య శ్రీ 5 -10 లక్షలకు పెంచుకున్నాంసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.సన్న వడ్లు బోనస్ ఇస్తున్నాంరైతులకు రైతు రుణమాఫీ పూర్తి చేశాం.60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేశాం..దేశంలో ఎక్కడ లేని విధంగా పంట పెట్టుబడి సహాయం అందించాం.నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాంకొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం కొత్త యూనిట్లు మంజూరు చేస్తున్నాం.కార్మికుల సంక్షేమానికి మా ప్రభుత్వం వ్యతిరేకం కాదు.ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ లేదుగత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ నిర్వీర్యం చేశారు,మేము కొత్త బస్సులు, కొత్త నియామకాలు, కొత్త బస్సు డిపోలు ఇస్తున్నాంఆర్టీసీ లాభాల్లోకి తీసుకొస్తున్నాం.

# సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

ఉదయం న్యూస్ వనపర్తి



జులై 4వ తేదీన హైదరాబాద్ "లాల్ బహుదూర్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు" నిర్వహించే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభలో ..ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) శ్రీ. కేసి వేణుగోపాల్ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ బిముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మంత్రి వర్గం.. ఏఐసీసీ నాయకులు టీపీసీసీ సీనియర్ నాయకులు పాల్గొంటారుకావున ఇట్టి కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులతో పాటులిపార్టీ పదవుల ఆశించి ఇటీవల నూతనంగా దరఖాస్తు చేసుకున్న జిల్లా అధ్యక్షులు, మండలాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు సైతం హాజరవ్వాల్సిందిగా విజ్ఞప్తిరవాణా సౌకర్యార్థం వాహనాలను ఏర్పాటు చేయడమైనది గమనించగలరుకావున ఈ సమావేశానికి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ లు, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు, %జూఎ% సభ్యులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల %ాజ,ూ, దీజ%, మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, %చీూఖ×% సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా .

# దేవదాయశాఖ ఆస్తులు ఆక్రమిస్తే..

## ఐదేళ్లు జైలు.. లక్ష జరిమానా

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

చట్ట సవరణ.. వెంటనే ఆర్డినెన్స్ జారీదేవదాయ శాఖ ఆస్తుల ఆక్రమణ, లీజులు, లైసెన్సుల విషయంలో నిబంధనలను ప్రభుత్వం మరింత బలోపేతం చేసింది. ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు, ఎండోమెంట్ చట్టం 1987కు ప్రభుత్వం సవరణలు చేసింది. ఈ సవరణలను ఆమోదిస్తూ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆర్డినెన్స్ జారీ చేశారు. బుధవారం నుంచి ఈ ఆర్డినెన్స్ అమలులోకి వచ్చింది. లీజులు, లైసెన్సులు, భూముల విషయంలో చట్టంలో కీలక సవ రణలు చేసింది. 2018లో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా కొన్ని కీలక నిబంధనలను చట్టంలో చేర్చారు. దేవదాయ శాఖకు చెందిన ఆస్తులు కాపాడేం దుకు, ఆక్రమణలను తొలగించేందుకు ఈ ఆర్డినెన్సు తీసుకువచ్చారు. చట్టం లోని 83వ సెక్షన్ ప్రకారం భూములు కౌలు, లైసెన్సుల కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా దేవదాయ శాఖ భూములు, షాపులు లీజుదారుల వద్దే ఉంటే దానిని ఆక్రమణగా పరిగణిస్తారు. ఈవో లేదా అసిస్టెంట్ కమిషనర్ లేదా పై అధికారి స్పందించి అలాంటి వారికి వెంటనే ఖాళీ చేయమని వారం రోజుల గడు వుతో ముందుస్తు నోటీసు జారీ చేయవచ్చు. అప్పటికీ అధికారులకు ఆస్తులు అప్పగించకపోతే వెంటనే పోలీస్ సహకారం, నాన్ బెయిల్బుల్ వారెంట్ జారీ చేసే అవకాశం కల్పించారు. నాన్ బెయిల్బుల్ వారెంట్ కింద అత్యధికంగా ఐదేళ్లు నుంచి మూడేళ్లు పాటు జైలు, లక్ష జరిమానా విధించేలా చట్టంలో మార్పులు చేశారు. సదరు ఆస్తులకు సంబంధించి ఏదైనా దస్తావేజులు సమకూ ర్చినా ఆక్రమణలుగానే పరిగణించి చర్యలు తీసుకుంటారు. దేవదాయశాఖ ఆస్తుల్లో అనధికార నిర్మాణాలు చేపట్టరాదు. అలాంటి వ్యక్తులకు నోటీసులు జారీ చేసిన 15 రోజుల్లోగా ఎండోమెంట్ ట్రైబ్యునల్లో అప్పీలు చేసుకునే వెసులుబాటు కల్పించారు. అక్కడ అప్పీలు పెండింగ్లో ఉన్న సమయంలో ట్రైబ్యునల్ సదరు ఆస్తికి సంబంధించిన అద్దెను లేదా ఇతర మొత్తాలను డిపాజిట్ చేసేలా ఆక్రమ ణదారులను ఆదేశించే అధికారం ట్రైబ్యునల్కు ఇచ్చారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలసిన చంద్రశేఖర్

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




ఈ రోజు కళాశాల కార్యాచరణ నిమిత్తం విద్యా శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారిని మంగళగిరిలోని వారి కార్యాలయంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మం గారి మఠం మండలంలో ఇంటర్మీడియట్,డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు హాస్టల్ వసతి లేదనే అంశం వారి దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందని, అలాగే బ్రహ్మంగారిమఠంలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను తొట్లపల్లె కి ఉన్నపళంగా తరలించడం అంశం వారి దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగినదని వారు ఈ రెండు అంశాల పై చాలా సానుకూలంగా స్పందించి సంబధిత అధికారులతో చర్చించి తప్పకుండా విద్యార్థులకు న్యాయం చేస్తాను అని గౌరవ మంత్రి గారు హామీ ఇచ్చారన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## బద్వేల్ లో ఘనంగా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి పుట్టిన రోజువేడుకలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి అందులో భాగంగా అట్లూరు మండల నాయకులు కుంభగిరి రోడ్ లో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అభిషేకం అర్చన చేపించి అనంతరం బద్వేలు లోని సూర్యనారాయణ రెడ్డి నివాసం లో కేక్ కట్ చేపించి అనంతరం చెన్నంపల్లి లోని శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో విశేష పూజలు అందుకున్న శ్రీ మంచూరు



సూర్యనారాయణ రెడ్డి ఇందులో భాగంగా ఆయనతో
పాటు అట్లూరు మండలం క్రియాశీల నాయకుడు అరవ శ్రీనివాసుల రెడ్డి ఎంపీపీ ఇంచార్జి పోతిరెడ్డి రెడ్డయ్య అట్లూరు సొసైటీ సంఘం డైరెక్టర్ పాటూరు రాధాకృష్ణ రెడ్డి అరవ పెద్ద రామసుబ్బారెడ్డి పాటూరు ఎరికల రెడ్డి అరవ చిన్న రామసుబ్బారెడ్డి ఉప్పతి సుబ్బిరెడ్డి రమేష్ రెడ్డి మట్లి ఈశ్వర్ రెడ్డి బాబు యాదవ్ పొత్తపి వేంకటనరసయ్య టైగర్ బాలకృష్ణ బాలకృష్ణ కాసల చిన్న అయ్యవారయ్య తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

**జోరు వర్షంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ**

**ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర.**

**/అరకులోయ ఉదయం న్యూస్/**



పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పేర్కొన్నారు. అరకులోయ మండలం పెదలబుడు, చినలబుడు పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలను బోరున వర్షంలో దొన్నుదొర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పంపిణీ అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 3000కు పెంచుతానని చెప్పి 2000 నుండి 3000 పెన్షన్ పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే పెన్షన్ను రూ.4,000 కు పెంచిందన్నారు. వికలాంగులకు రూ.6000 మంచానికే పరిమితమైన వారికి 15 వేల రూపాయలను పెంచి తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేదల పక్షాన ఒకపక్క సంక్షేమాన్ని అమలు చేస్తూనే మరోపక్క అభివృద్ధి అన్నారు. 20 వేల కిలోమీటర్ల రోడ్లకు మరమ్మతులు చేపట్టిన ప్రభుత్వం మిగిలిన రహదారులు కూడా త్వరలో మరమమ్మతులు పనులు పూర్తి చేస్తుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేసిన విధ్వంస పాలన నుంచి బయటపడడానికి ఏడాది సమయం పట్టిందన్నారు. వికలాంగులకు రూ.3000 ఉన్న పెన్షన్ రూ.6000 కు పెంచింది కూడా కూటమి ప్రభుత్వమేనన్నారు. ఆగస్టు 15 తారీకు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. మహిళలందరూ జిల్లాలో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికి అయినా సరే వెళ్లి రావచ్చని ఏపీఎస్ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కూటమి ప్రభుత్వం తీసుకొస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, మేజర్ పంచాయతీ పెట్టెలి దాసుబాబు, వైస్ ప్రెసిడెంట్ పాడి చందు, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్. మాడగడ మాజీ ఎంపిటిసి బోరి బోరి లక్ష్మి, ఎంపీటీసీ ఎల్బి భీమరాజు, మాదల పంచాయతీ సర్పంచ్ వంతల శ్రీనివాసరావు, పెదలబుడు పంచాయతీ టిడిపి అధ్యక్షుడు బోయి దామోదర్, చిన్నలబుడు పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు పాంగి భరత్ రామ్, టిడిపి యువ నాయకుడు కిల్లో శ్యామ్, గొల్లోరి రాజు, మాడగడ పంచాయతీ సీనియర్ జనసేన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం

**ఎన్.రామచంద్రరావు చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నేను పేరుకే అధ్యక్షుడిని నేనెప్పటికీ కార్యకర్తను మీ సేవకుడినే
కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.
ఉమ్మడి ఏపీలో జనసంఘ్ అభ్యర్థి పోటీచేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.
ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.
ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు. ఇయాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నాంపార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డాం, బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే..ఎంతో మంది కార్యకర్తల, నాయకుల త్యాగాలున్నాయిమీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.
అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉందిప్రపంచంలోనే అతిపెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉంది. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాలవల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ సిద్ధాంత బలమున్న పార్టీకలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దాంబీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందేతెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందేయువకులారా మహిళలారా బీజేపీలోకి రండి. 33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయ్తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తాకలిసికట్టుగా అందరితో కలిసి పనిచేస్తా బీజేపీని అధికారంలోకి తీసుకొస్తా.

## జూలై 9న జరిగే దేశ వ్యాప్తసమ్మెను జయప్రదం చేయండి



**నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి**

**వినాశకరమైన ప్రైవేటుకర విధానాల్ని విడనాడాలి**

**కనీస వేతనాలు అమలు చేయాలి**

**ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు**

**నరసరావుపేట ఉదయం న్యూస్ జూలై 01:**

నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డు ఆయిల్ మిల్లు వద్ద మంగళవారం జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అందరికీ కరపత్రాలు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన, నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని, ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ సంపదను ఆదానీ, అంబానీ లకి తాకట్టు పెడుతూ అప్పనంగా దేశ సంపదని అప్పజెపటాన్ని కార్మిక సంఘాలుగా ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని, పెరిగినటువంటి ధరలను తగ్గించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్యనిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, పార్టీ కార్యదర్శి సత్యనారాయణ రాజు, రోద్ద అంజిరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, తోట నరసింహారావు, కొవ్వూరి బాబు, సూర్యనారాయణ, అరుణ్ బాబు, జోజి, శ్రీను, గోవిందు, ఆదినారాయణ, మణికంఠ, శీను, అంజి,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల వేడుకలో



**కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుకు శుభాకాంక్షలు.
ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఏబీవీపీ నాయకుడిగా బీజేపీలో కిందిస్థాయి నుండి అనేక బాధ్యతలు నిర్వర్తించిన నాయకుడు రామచంద్రరావు.
కష్టపడి కమిట్ మెంట్ తో పనిచేసే నాయకుడు రామచంద్రరావుసోషల్ మీడియాలో కావాలనే రామచంద్రరావుపై ట్రోల్ చేస్తున్నారు.
గతంలో మోదీసహా మా అందరిపైనా ఇట్లనే ట్రోల్ చేశారుట్రోల్ చేసిన వాళ్లే కాలగర్భంలో కలిసిపోయారు. రామచంద్రరావు మిస్సైల్:
రామచంద్రరావు కాళ్లు, వంకరకు కారణమేందని అడిగితే ఇచ్చిన సమాధానంతో నా కళ్లల్లో నీళ్లు తిరిగాయిఏబీవీపీలో ఉండగా రాడికల్స్ రామచంద్రరావుపై దాడులు చేయడంవల్ల ఈ పరిస్థితి వచ్చింది. విద్యార్థి దశలోనే కాషాయ జెండాను రెపరెపలాడించి అధికారం కోసం పోరాడిన నాయకుడు రామచంద్రరావు.
కాషాయ జెండా కోసం త్యాగాలు చేసిన నాయకులు ఎంత మంది ఉన్నారో చెప్పండి
నక్సలైట్లు పోస్టర్లు వేస్తే భయపడి పారిపోతున్న ఆ రోజుల్లో ఎదురొడ్డి పోరాడిన నాయకుడు రామచంద్రరావు.
అధ్యక్షుడు కావాలని ఎవరైనా ఆశించొచ్చు. హైకమాండ్ ఒక నిర్ణయం తీసుకున్న తరువాత తూ చ తప్పకుండా పాటించాల్సిందే
ప్రజాసంగ్రామ యాత్ర సమయంలో మాపై అనేకమంది బీఆర్ఎస్ గూండాలు దాడులు చేశారు,మమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంది కార్యకర్తలేమా కార్యకర్తలపైన, మాపైన కేసులు పెట్టి జైళ్లకు పంపితే కోర్టులో వాదించి బయటకు తీసుకొచ్చింది రామచంద్రరావు. మన లక్ష్యం.. మోదీ రాజ్యం, రామరాజ్యం రావాల్సిందే గొల్ల కొండపై కాషాయ జెండా ఎగరేయాల్సిందేఅందరికీ ఇచ్చాం అవకాశం బీజేపీకి ఇద్దాం అవకాశం అని సామాన్య ప్రజలంతా భావిస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేద్దాం.

# రైతులు మొక్కజొన్న పంట అధికంగా సాగుచేస్తున్నారు




**ఉదయం న్యూస్ చాగలమర్రి**

ఈ రోజు చాగలమర్రి మండలంలోని నగళ్ళపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో రైతులు మొక్కజొన్న పంట అధికంగా సాగుచేస్తున్నారు. మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ కలుపు మొక్కలు పోషకాలు, నీరు మరియు ఇతర వనరుల కోసం పంటతో పోటీపడతాయి మరియు 35% వరకు దిగుబడి నష్టాన్ని కలిగిస్తాయి. అట్రాజిన్ మరియు సిమజైన్ అనేవి మొక్కజొన్నకు అత్యంత ప్రాచుర్యం పొందిన రెండు కలుపు సంహారకాలు, ఇవి విస్తృతమైన కలుపు మొక్కల ఆవిర్భావం మరియు పెరుగుదలను తనిఖీ చేస్తాయి. 600 లీటర్ల నీటిలో అట్రాజిన్ లేదా సిమజైన్ ఏ 1.0-1.5 కిలోల/హెక్టారును ముందుగా పూయడం వల్ల కలుపు మొక్కలను సమర్థవంతంగా నియంత్రించవచ్చు. సాధారణంగా, రసాయన ఎరువులు నేలలో పోషకాల కొరతను అధిగమించడానికి నేల సంతానోత్పత్తి మరియు ఉత్పత్తి సామర్థ్యాన్ని నిర్వహించడానికి ఉపయోగిస్తారు, అయితే రసాయన ఎరువులలో చాలా తక్కువ భాగాన్ని మొక్కలు తీసుకుంటాయి. నేల పర్యావరణం సమగ్ర పోషక నిర్వహణ మట్టిలో సేంద్రీయ పదార్థం పెరుగుదలకు దారితీస్తుంది, ఇది సూక్ష్మ జీవుల సంఖ్యను కూడా పెంచుతుంది. ఈ సూక్ష్మజీవులు నేలలోని సేంద్రియ పదార్థాల కుళ్ళిపోవడానికి సహాయపడతాయి. దీని వల్ల నేలలో నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్, జింక్, ఇనుము, జింక్ మొదలైన అనేక పోషకాల లభ్యత మొక్కలకు పెరుగుతుంది. పోషకాలు మరియు సేంద్రియ పదార్థాల లభ్యతను పెంచడం ద్వారా నేల యొక్క పర్యావరణం ఆరోగ్యంగా మారుతుంది, దీని కారణంగా నేల యొక్క నీటి శోషణ సామర్థ్యం పెరుగుతుంది మరియు ఇతర భౌతిక, రసాయన మరియు జీవ పరిస్థితులు కూడా మెరుగుపడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మణి, శ్రావణి ఇతర రైతులు పాల్గొన్నారు.

## అమ్మ వారిశాల పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని బస్ షెల్టర్ కి కేటాయించాలి:-

**సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బి.మఠం మండల కేంద్రం లో 5 రోడ్ల కూడలి లో అమ్మవారిశాల పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 445 తోపు పోరంబోకు స్థలంలో లో బస్ సెల్టర్ నిర్మించాలని భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ సహాయ కార్యదర్శి చేజర్ల రవి డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.......మండల కేంద్రం లో అభివృద్ధి పేరుతో ఉన్న బస్ సెల్టర్ గత ప్రభుత్వం లో కూల్చిన నేపథ్యం లో ప్రస్తుతం అభివృద్ధి కి అధికారులు ప్రణాళిక లు రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్ షెల్టర్ కోసం అధికారులు,నాయకులు స్థలం కోసం వెతుకుతున్నారు. ప్రధాన కూడలి లో అమ్మవారిశాల పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలం 445 తోపు లో ఉన్న 0.45 సెంట్ల స్థలాన్ని బస్ షెల్టర్ కు కేటాయించాలని వారు కోరారు. ఇప్పటికే మండల కేంద్రం లో పదుల సంఖ్యలో ప్రభుత్వ భూములు,స్థలాలు కబ్జాకు గురయ్యాయి. ఎంతమంది రెవెన్యూ అధికారులు వచ్చిన ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములు,స్థలాలు స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవు. ఈ 445 తోపు లోని 0.45 సెంట్లు ఆర్%డ%బి పరిధిలో ఉంది దీనిని బస్ సెల్టర్ కి కేటాయించకపోతే ఈ స్థలం కూడా కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉంది. అదేవిధంగా సోమిరెడ్డిపల్లె రెవెన్యూ పొలంలో ఉన్న
ఖాతా నంబర్ 552 ప్రెసిడెంట్ కడప పేరుతో ఉన్న స్థలానికి కూడా రెవెన్యూ అధికారులు రక్షణ కల్పించాలని వారు కోరారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ను ఈ స్థలంలో నిర్మంచి, 552 ఖాతా లోని ప్రెసిడెంట్ కడప పేరుతో ఉన్న ప్రభుత్వ స్థలానికి రెవెన్యూ అధికారులు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కాబట్టి ఆర్డీఓ మరియు జిల్లా కలెక్టర్ గారు ఈ స్థలాన్ని పరిశీలించి బస్ షెల్టర్ నిర్మించాలని వారు కోరారు.

# పాశమైలారానికి ఎవరు బాధ్యులు ?

కంపెనీ సైరన్ మోగే సమయానికి అంతా ఉత్సాహంగా తాము రోజూ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో చేరారు. పొద్దున్నే సద్దికట్టుకుని వచ్చిన వారు కొందరు...ఇక్కడే టిఫిన్ చేద్దామనుకున్న వారు మరికొందరు.. రోజూలాగు డ్యూటీలో చేరారు. ఇదే తమకు ఆఖరి రోజని..తమ వారిని ఇక చూడలేమని వారు అనుకోలేదు. అలాగే కుటుంబీకులు కూడా రోజులాగానే వీడ్కోలు పలికినా...సాయంత్రానికి మళ్లీ వస్తారన్న నమ్మకంతో ఉన్నారు. కనీసం కడసారి చూపుకైనా నోచుకోలేని దుస్థితిలో ఇప్పుడు ఉన్నారు. 45 కుటుంబాలు ఛిద్రమయ్యాయి. దీనికి ఎవరు బాధ్యులు. రక్షణ చర్యలు తీసుకోకుండా యథాలాపంగా నడిపిన కంపెనీదా... లేకపోతే, నిర్లక్ష్యం వహించిన అధికారులదా అన్నది తేలాలి. ఏ ప్రమాదం జరిగినా కంటితుడుపు చర్యలు తప్ప కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. పాశమైలారం కావచ్చు, ఇండస్ట్రియల్ పార్కుల్లోనే భద్రత డొల్ల అని తేలింది. సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే ఇలాంటి వందల కంపెనీలు నడుస్తున్నాయి. పేరుకే కార్మికశాఖ ఉంది. కార్మికుల గురించి వారు పెద్ద స్పందించరు. హైదరాబాద్ క్రాస్ రోడ్డులో ఉన్న అంజయ్య భవన్‌కు వెళితే ఎన్నో దీనగాధలు కనిపిస్తాయి. కార్మికశాఖ మంత్రి కావచ్చు...అసలు మంత్రులకే తమ విధులేమిటో తెలియదు. కేవలం మంత్రి పదవులే లక్ష్యంగా పెట్టుకుని రాజ్యమేలుతున్నారు. కార్మిక శాఖను చూస్తున్న మంత్రికి ఎన్ని కర్మాగారాలు ఉన్నాయి..వాటిని సక్రంగా మెయింటెయిన్ చేస్తున్నారా లేదా తెలుసుకునే అవకాశం రాలేదు. ఎందుకంటే ఆయన పదవి చేపట్టి నెలకూడా దాటి ఉండకపోవచ్చు. అలాగని గతంలో పనిచేసిన కార్మిక మంత్రులు ఎవ్వరూ కూడా ఈ ఛాలయకు రాలేదు. పదవి ఇచ్చిన రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవడం, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంతోనే ఆయనకు సరిపోయింది. నిజానికి ఏ మంత్రికీ తమ శాఖలో ఏముందో, ఏం జరుగుతందో తెలియదు. రాజకీయాలు తప్ప మరోటి వారికి తెలియదు. బిజెపి అధ్యక్షుడు ఎవరు..బిసియా, బ్రాహ్మణుడా అన్న చర్చ చేయడంలోనే మంత్రుల కాలం గడిచింది. చనిపోయినవారిలో ఇప్పుడు ఎందరు బిసిలు, ఎస్సీలు పోయారు, ఎంతమంది అగ్రకులాల వారు తప్పించుకున్నారో ఈ మంత్రులను అడిగి తెలుసుకోవాలి. ప్రాణానికి కులమతం లేదని తెలుసు కోవాలి. అందుకే ప్రమాదానికి గల కారణాలు వెతకాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మరో దుర్ఘటన జరక్కుండా మంత్రి వివేక్ కార్మిక శాఖను అప్రమత్తం చేయాలి. సిగాచి లాంటి సంస్థలను జల్లెడ పట్టాలి. నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు నడుస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాతి. ఎందుకంటే సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఇలా ఎందుకు జరిగిందన్నది ప్రాథమిక విచారణ జరగాలి. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారంటే తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వారాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. ఇక ఇక్కడ కార్మికులే కాదు..అందులో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్
ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాదంలో కడపజిల్లాకు చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకున్న మధురజ్ఞాపకం మరువకుండానే అనంతలోకాలు పోయారు. మొన్నటికి మొన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద ఘటనకు సంబంధించిన విషాదం మరువక ముందే ఈ ఘటన జరగడం విచారకరం. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని కార్మిక మంత్రి వివేక్ తెలిపారు. అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. ఫిర్యాదు చేయడం కాదు...అలా జరుగుతుందా లేదా అన్న విషయం ఆరా తీయాల్సింది కార్మికశాఖనే. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలు రసాయన పరిశ్రమల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైన ప్రమాదం జరిగినప్పుడే యాజమాన్యాలు పలు జాగ్రత్తలు తీసుకుంటాయి. తర్వాత భద్రతా పరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. ముఖ్యంగా రసాయన పరిశ్రమలను చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. రసాయనాల మధ్య ఒత్తిడి పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే కంపెనీకి సంబంధించిన ఇంజినీర్లతో యంత్రాలను తనిఖీ చేయించాలి. జిల్లా అధికారులూ పరిశ్రమలను నిరంతరంగా తనిఖీ చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలకు వెళ్తుంటారు. వీరు తనిఖీలు చేసి ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి అనుమతులు ఇస్తుంటారు. క్షుణ్ణంగా పరిశీలన చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పరిశ్రమల నిర్వహణ ఉండాలి. ఇవి కాగితాల్లోనే కనిపిస్తాయి. ప్రతి పరిశ్రమలలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ వాహనాలు, సిబ్బంది ఉండాలి. అంతేకాదు అగ్నిమాపక సిబ్బందిని వారే నియమించుకోవాలి. ఈ కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. కానీ ఒక్కరిని కూడా నియమించు కోలేదు. నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవట్లేదు. తక్కువ వేతనాలు ఇస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలనే పనిలోకి తీసుకుంటున్నారు. చిన్నచిన్న ప్రమాదాల బారినపడి కార్మికులు మృతిచెందిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇవన్నీ ఇకనుంచి బంద్ కావాలి. క్షేత్రస్థాయిలో ఒక్కో పరిశ్రమను అడుగడుగునా తనిఖ్ఖ చేయాలి. నిపుణుల బృందంద పరిశీలించాలి. అప్పుడే ప్రమాదాలను కొంతయినా నివారించగలుగుతామని గుర్తించాలి.

# సిగాచి పరిశ్రమలో 45కు చేరిన మృతుల సంఖ్య

పటాన్‌చెరు: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ కంపెనీలో జరిగిన భారీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నది. రియాక్టర్ పేలుడుతో ఇప్పటివరకు 45 మంది మరణించారు. వివిధ దవాఖానల్లో మరో 31 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే మరణించినవారిలో ఎక్కువ మంది తమిళనాడు, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను గుర్తించగా, మరో 20 గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. సోమవారం జగన్మోహన్, రామ్‌సింగ్ రాజ్‌బర్, శశిభూషణ్ కుమార్ మృతిచెందినట్లు గుర్తించగా, తాజాగా మరో ఆరుగురి
పేర్లను అధికారులు ప్రకటించారు. లగ్నజిత్ దౌరి, బీ.హేమ సుందర్, రుక్సానా కతూన్, జీ.నికిల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, పొలిషెట్టి ప్రసన్నగా గుర్తించారు. డీఎన్ఏ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించే అవకాశం ఉన్నది. అయితే మృతుల సంఖ్య 55కు పెరిగే అవకాశం ఉంది. బాయిలర్ పేలడంతో మూడంతస్తుల అడ్మినిస్ట్రేన్ భవనం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఆ శిథిలాల కింద 20 మంది
కార్మికులు చిక్కుకున్నారు. వారి కోసం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా, ÷ర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ధ్వంసమైన ఎ÷-లాంట్‌ను పక్కకు తొలగించారు. కాగా, ప్రమాదంపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఉదయం అధికారిక ప్రకటన చేశారు. మొత్తం 47 మంది గల్లంతయ్యారని, ఇప్పటి వరకు 26 మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయని తెలిపారు. 20 మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని చెప్పారు.
27 మంది కార్మికుల ఆచూకీ తెలియాలేదన్నారు. తీవ్ర గాయాలతో 35 మందికి దవాఖానల్లో చికిత్స అందుతున్నదని, అందులో 11 మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. 57 మంది సురక్షితంగా ఇంటికి వెళ్లారని తెలిపారు.

# అన్న ప్రసాద పథకానికి విరాళం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు మంగళవారం రోజు విరాళం గా రూ. 1,00,116/-లను కనగల. నాగేశ్వరరావు, కోదాడ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



# గోవిందా నీ గొప్పతనం నువ్వే కాపాడుకో!!

**విశాఖ, విజయవాడ, ఉదయం న్యూస్**

విశాఖ హైవే దగ్గర రాయుడు మిలిటరీ హొటల్ లో తిరుమల శ్రీవారి గర్భాలయ నమూనాతో నాన్ వెజ్ హొటల్. దేవుడుతో వ్యాపారం మంచిది కాదు నాయన. తిరుమల శ్రీవారి ప్రతిష్ఠను వ్యాపారాలకు వాడుకుంటున్న వైనం,జయ, విజయ లతో పాటు బంగారు వాకిలి, రాములవారి మెడ, కులశేఖర పడితో కూడిన నమూనా ఆలయం.విజయవాడ - విశాఖ హైవే దగ్గర రాయుడు మిలిటరీ హొటల్ లో శ్రీవారి గర్భాలయ నమూనాతో హొటల్ నిర్వహణ.ఈ మధ్య కాలంలో తిరుమలతో ఆటలు, వ్యాపారం చేస్తున్న నిద్రపోతున్న ఏపీ ప్రభుత్వం.మండిపడుతున్న శ్రీవారి భక్తులు, ఇలాంటి ప్రయత్నాలు చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్న హొటల్ చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.







## అంకిరెడ్డి పల్లి గ్రామంలో నీటి కోసం రోడ్డు ఎక్కిన మహిళలు...

**కొలిమిగుండ్ల, జులై 1,(ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డి పల్లె గ్రామంలో తాగునీటి కోసం గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రధాన రహదారిపై బైఠాయించారు. రోడ్డుకి ఇరువైపులా వాహనాలను స్తంభింప చేశారు. గత కొద్దిరోజుల నుండి గ్రామంలో నీటి సమస్య ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామానికి చెందిన మహిళలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించ లేని పక్షంలో ఇంకా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామానికి చెందిన మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఆస్పర మండలం విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ డిమాండ్

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

మంగళవారం:-ఆస్పరి మండల వ్యాప్తంగా పేద విద్యార్థులకు ఆర్టీసీ బస్సు అవకాశం కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ పత్తికొండ బస్ డిపో మేనేజ్మెంట్ సార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది విద్యార్థి సంఘంగా విజ్ఞప్తి చేస్తున్నాం సార్.

అదేవిధంగా చిన్నహుల్తి మరియు జూటూరు బిల్లేకల్ పుప్పాల దొడ్డి కైరుప్పల వరకు టైం ఉదయం 7:15%ఖుఎ% సాయంత్రం 4:30%జూఎ% ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రవి రాఘవేంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని బద్వేల్ మండలం తొట్టిగారి పల్లె వైద్య అధికారి వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని బయన పల్లెలో మంగళవారం డెంగ్యూ నివారణ మహొత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో లార్వాపై ఇంటింటి సర్వే జరిగింది. మినరల్ నీళ్లు అయినను కాచి వడగట్టి త్రాగాలి. కూలర్లలో నీటిని రోజు మార్చాలి. పాత టైర్లు, టెంకాయ చిప్పలలో, రోలల్లో నీటిని నిల్వ ఉంచడం మంచిది కాదని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ, దోమలను నియంత్రిస్తే జ్వరాలను అరికట్టవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. అనంతరం పాఠశాలను దర్శించి, భోజనాలను పరిశీలించారు. వారికి శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తొట్టిగారిపల్లె హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, హెడ్మాస్టర్ రేచల్ రాణి, సూపర్వైజర్ వెంకటమ్మ, ఏఎన్ఎం గంగాదేవి, ఆశాలు పాల్గొన్నారు.






## హైదరాబాద్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడపలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో (ఇందిరాభవన్ ) మంగళవారం మీడియాను ఉద్దేశించి ఎన్.డి. విజయజ్యోతి మాట్లాడుతూ, హైదరాబాద్ సమీపంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ యూనిట్లో జరిగిన భారీ పేలుడులో 42 మంది ప్రాణాలు కోల్పోయిన (మరణాల సంఖ్య పెరిగే అవకాశముంది) దుర్ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని, ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లింపులతో పాటు బాధ్యత వహించాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు. రబీ సీజన్లో ధాన్యం సరఫరా చేసిన 46,000 మంది కౌలు రైతులకు రూ.1000 కోట్ల బకాయిల చెల్లింపులు వెంటనే విడుదల చేయాలిరాష్ట్రవ్యాప్తంగా రబీ సీజన్లో ధాన్యం సరఫరా చేసిన సుమారు 46,000 మంది కౌలు రైతులకు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడం చాలా బాధాకరమని విజయజ్యోతి పేర్కొన్నారు. "విత్తనాల కోసం అప్పులు చేసి, ధాన్యం తాకట్టు పెట్టిన రైతులకు ఇప్పటికీ చెల్లింపులు అందకపోవడం దారుణం. తక్షణమే అన్ని బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారుమీడియా సమావేశంలో సిరాజుద్దీన్, డి.సి.సి. ఉపాధ్యక్షుడు, విజయ్ కుమార్, సుశీల్ కుమార్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మొయినుద్దీన్, మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మామిళ్ల బాబు, ఎన్.ఎస్.యు.ఐ.జిల్లా అధ్యక్షుడు, పాలెం హరిప్రసాద్ పాల్గొన్నారు

## వివేకానంద విశ్వమానవ సేవాసమితి ఆధ్వర్యం లో ఆళ్ళగడ్డ పట్టణం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఈ రోజు స్వామి వివేకానంద విశ్వమానవ సేవాసమితి ఆధ్వర్యం లో ఆళ్ళగడ్డ పట్టణం లోని విశ్వరూప నగర్ నందు గల %MPPS% పాఠశాల లోని విద్యార్థులకు దాత %D%. నీలకంఠేశ్వర రెడ్డి సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద విశ్వమానవ సేవాసమితి అధ్యక్షులు శివప్రసాద్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాటాడుతూ క్రమశిక్షణ అలవర్చుకుని తల్లిదండ్రులు, గురువులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. శ్రీశ్రీశ్రీ కాళికామాత
ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణమాచారి మరియు రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అలాగే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల లో చేర్పించి సహకరించాలని అన్నారు ప్రైవేటు పాఠశాల కు ధీటు గా నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని అన్నారు. ఎవరైనా దాతలు ఇలాంటి అవసరాలను గుర్తించి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు దాత నీలకంఠేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు, విశ్వరూప నగర్ వాసులు కె.రామాచారి విశ్వకర్మ, కృష్ణమాచారి విశ్వకర్మ పాల్గొన్నారు.

## మహా గురుకులం ప్రారంభోత్సవానికి రానున్న ఎమ్మెల్యే, కలెక్టర్ ,ఎస్పీలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం మండలం తొట్లపల్లె నందలి %ణతీ. దీ=% అంబేద్కర్ మహా గురుకులం స్కూల్ బుధవారం ఉదయం 10 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తో పాటు జిల్లా కలెక్టర్ శ్రీ చెరుకూరి శ్రీధర్ గారు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (%ఖ్రా%) శ్రీ అశోక్ కుమార్‌లి గారు మరియు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి పాల్గొంటారని బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమం
అనంతరం బ్రహ్మంగారిమఠం పట్టణం కూడలి నందు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించనున్నారు.
కావున బ్రహ్మంగారిమఠం మండల నాయకులు, కార్యకర్తలు, పత్రికా విలేకరులు, మరియు పార్టీ అభిమానులు పాల్గొన వలసినదిగా కోరుచున్నాము....


# గూగుల్ పే ద్వారా రూ.12 లక్షల వరకు లోన్స్.. ఇలా ఈజీగా అప్లై చేసుకోండి.

ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర ఖర్చులతో అనేక మంది కూడా ఆర్థిక ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ క్రమంలో లోన్స్ తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారు. ఇలాంటి సందర్భాల్లో గూగుల్ పే ద్వారా ఈజీగా రూ.12 లక్షల వరకు లోన్స్ తీసుకునే ఛాన్సుంది. అది ఎలా అనేది ఇక్కడ చూద్దాం.

ప్రస్తుత జీవనశైలిలో అనేక మందికి ఆర్థిక అవసరాలు క్రమంగా పెరుగుతున్నాయి. సేవింగ్స్ చేసే ధోరణి క్రమంగా తగ్గుతోంది. ఇలాంటి క్రమంలో ఏదైనా పెద్ద మొత్తంలో నగదు కావాలంటే లోన్స్ కోసం అనేక యాప్స్ ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి వారికి గూగుల్ పే ఈజీగా లోన్స్ అందిస్తోంది. రూ.30,000 నుంచి రూ.12 లక్షల వరకు లోన్లు తీసుకునే అవకాశం ఇస్తోంది. అయితే గూగుల్ పే నేరుగా రుణాలను అందించదు. భారతదేశంలోని ప్రముఖ బ్యాంకులతో భాగస్వామ్యం ద్వారా తక్షణ వ్యక్తిగత రుణాలను అందిస్తోంది.

**వడ్డీ రేటు 10.50% నుంచి**

ఈ క్రమంలో బ్యాంకు శాఖల చుట్టూ తిరిగే పనిలేకుండా గూగుల్ పే ద్వారా ఈజీగా లోన్స్ తీసుకోవచ్చు. తక్కువ డాక్యుమెంటేషన్‌తో వీటిని ఈజీగా పూర్తి చేసుకోవచ్చు. ఈ రుణాలు ప్రత్యేకంగా తక్షణ అవసరాల కోసం రూపొందించబడ్డాయి. పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, టూర్లు లేదా అప్పటికప్పటి ఖర్చులు ఏవైనా కావచ్చు. మీరు Google Pay నుంచి రుణం తీసుకుంటే




10.50% నుంచి 15% వరకు వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. మీ క్రెడిట్ స్కోరు ఆధారంగా వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది.




## మార్కెట్లకు స్వల్ప నష్టాలు

ముంబయి: దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీలపై ప్రభావం చూపించాయి. మదుపర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరకు స్వల్పంగా నష్టపోయాయి.

ఈ ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే, ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. మదుపర్ల లాభాల స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచీ.. ఒక దశలో 79,879 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు కాస్త తేరుకుని 46.14 పాయింట్ల స్వల్ప నష్టంతో 80,242.24 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 47 పైసలు పెరిగి 84.49గా కొనసాగుతోంది. నిఫ్టీలో మారుతి సుజుకీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు రాణించగా.. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియల్టీ సూచీ 2 శాతం పెరగ్గా.. మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర కుంగాయి.

# చాట్‌జీపీటీకి పోటీగా మెటా ఏఐ యాప్..




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఓపెన్‌ఏఐ సంస్థ చాట్‌జీపీటీ చాట్‌బాట్ సేవలతో సంచలనాలు సృష్టిస్తోంది. ఈ విభాగంలో పోటీ ఇస్తున్న మెటా కూడా తన సేవల్ని మరింత మెరుగుపరుస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఏఐ యాప్‌ను లాంచ్ చేసింది. ప్రత్యేక ఫీచర్లతో ఈ అప్లికేషన్‌ను తీసుకొచ్చినట్లు కంపెనీ పేర్కొంది.

లామా 4 లాంగ్వేజ్ మోడల్‌తో రూపొందించిన కొత్త ఏఐ యాప్‌ను మెటా లాంచ్ చేసింది. ఈ ఏఐతో మాట్లాడటం మరింత సులభమని తెలిపింది. ఎటువంటి ప్రశ్నలకైనా సునాయాసంగా సమాధానం చెప్పగలదని కంపెనీ తెలిపింది. ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, ఫేస్‌బుక్‌లో ప్రతిరోజూ చాలామంది మెటా ఏఐని వినియోగిస్తున్నారు. ఈ యూజర్లకు మెరుగైన ఫీచర్లను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అప్లికేషన్‌ను పరిచయం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లకూ ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది. మెటా ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో చాట్‌బాట్‌తో సంభాషిస్తూ డివైజ్‌లో ఇతర యాప్‌లు ఉపయోగించొచ్చు. అంటే మల్టీటాస్కింగ్ చేయొచ్చన్నమాట. ఇకపోతే మైక్రోఫోన్ ఆన్‌లో ఉందని తెలియజేసేందుకు స్క్రీన్‌పై ఓ ఐకాన్ ఉంటుంది.

ఈ ఏఐ అసిస్టెంట్‌తో ఇమేజ్ జనరేషన్, ఎడిటింగ్ ఫీచర్లను కలిగిఉంటుంది. అయితే దీనికోసం టెక్ట్స్ లేదా వాయిస్ ఏ రూపంలోనైనా ప్రాంప్ట్‌ను అందించవచ్చు. ఫుల్– డ్యూప్లెక్స్ స్పీచ్ టెక్నాలజీతో రూపొందించిన వాయిస్ డెమోను కూడా మెటా పరిచయం చేసింది. ఈ టెక్నాలజీ సహజమైన సంభాషణలపై శిక్షణ పొందిందని.. ప్రశ్నలకు సమాధానాలు నేరుగా వాయిస్ రూపంలో అందిస్తుందని పేర్కొంది. ప్రస్తుతం ఈతరహా సేవలు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇదిలాఉండగా.. మెటా తన ఏఐ పవర్డ్ రే– బాన్ స్మార్ట్ గ్లాసెస్‌ను భారత్‌లో లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. మరోవైపు తన ఏఐ వెబ్ వెర్షన్‌కు మెరుగులద్దుతోంది.



# వన్నె తగ్గిన పసిడి.. 15 శాతం పడిపోయిన డిమాండ్

అధిక ధరల కారణంగా పసిడి వన్నె తగ్గింది. జనవరి–మార్చి మధ్య కాలంలో డిమాండ్ 15 శాతం పడిపోయి, 118.1 టన్నులకు చేరిందని బుధవారం ప్రపంచ స్వర్ణ మండలి వెల్లడించింది. ధరలు ఎక్కువగా ఉండటంతో విలువపరంగా చూసుకుంటే 22 శాతం పెరిగి, రూ.94,030 కోట్లకు చేరినప్పటికీ.. డిమాండ్ మాత్రం తగ్గింది. 2025లో భారత గోల్డ్ డిమాండ్ 700 టన్నుల నుంచి 800 టన్నుల మధ్యలో ఉంటుందని డబ్ల్యూజీసీ అంచనా వేసింది.

ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 25 శాతం పెరిగింది. ప్రస్తుతం కాస్త దిగొచ్చిందికానీ.. ఒక దశలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.లక్ష కూడా దాటేసింది. ఈ పరిణామాలు కొనుగోలుపై ప్రభావం చూపింది. అయితే అక్షయ తృతీయ, పెళ్లిళ్ల సీజన్ కొనుగోళ్ల సెంటిమెంట్‌కు మద్దతు ఇస్తూనే ఉందని డబ్ల్యూజీసీ ఇండియా సీఈఓ సచిన్ జైన్ తెలిపారు. రికార్డు ధరల కారణంగా వినియోగదారులు చిన్నపాటి, తేలికైన ఆభరణాల వైపు మొగ్గుచూపుతున్నారు. కొందరేమో ధర తగ్గుతుందని వేచి చూస్తున్నారు. అయితే వివాహాల కారణంగా డిమాండ్ కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావిస్తున్నారు. దాంతో బంగారు కడ్డీలు, నాణేలకు డిమాండ్ కనిపిస్తోంది. అదే సమయంలో ఆభరణాల డిమాండ్ మొదటి త్రైమాసికంలో 25 శాతం తగ్గి, 71.4 టన్నులకు చేరింది. గత సంవత్సరం ఇదే సమయంలో 95.5 టన్నులుగా ఉంది.

కాగా.. అక్షయ తృతీయ రోజున (బుధవారం) దేశీయ ఆభరణాల విపణిలో రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్

(కెయిట్) అంచనా వేస్తోంది. పసిడి, వెండి ధరలు బాగా పెరిగినందున, తక్కువ పరిమాణంలో అయినా కొనుగోళ్లకు ప్రజలు ముందుకొస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. గతేడాది అక్షయ తృతీయ రోజున 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ98,500 ఉండగా.. ప్రస్తుతం రూ.లక్ష సమీపంలో ఉంది. వెండి కిలో ధర కూడా రూ.108,000 నుంచి ప్రస్తుతం రూ.109,800కు పెరిగింది.

### అక్షయ తృతీయ వ్యాపారం.. రూ.16,000 కోట్లు! కెయిట్ అంచనా

దిల్లీ: అక్షయ తృతీయ రోజున (బుధవారం) దేశీయ ఆభరణాల విపణిలో రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేస్తోంది. పసిడి, వెండి ధరలు బాగా పెరిగినందున, తక్కువ పరిమాణంలో అయినా కొనుగోళ్లకు ప్రజలు ముందుకొస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. ధరలు బాగా పెరగడం వల్ల ఈఏడాది వినియోగదారు గిరాకీపై ప్రభావం పడొచ్చ'ని ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ ఫెడరేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా తెలిపారు.



## రెస్టరంట్ రంగంలో 1.50 కోట్ల ఉద్యోగాలు.. NRAI అంచనా

ప్రభుత్వం 'పరిశ్రమ' హోదా, GSTపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను మంజూరు చేస్తే, రెస్టరంట్ రంగం..2028 నాటికి 1.50 కోట్ల ఉద్యోగాలను సృష్టించగలదని NRAI అంచనా వేస్తోంది. ప్రస్తుతం ఈ రంగంలో 85 లక్షల మంది పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని నేషనల్ రెస్టరంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు 'జోరావర్ కల్రా' ఈరోజు(బుధవారం) తెలిపారు. దేశవ్యాప్తంగా 5 లక్షల రెస్టరంట్లకు NRAI ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన అన్నారు. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్లు వారి సొంత ప్రైవేట్–లేబుల్ బ్రాండ్‌లతో త్వరిత–వాణిజ్య రంగంలోకి ప్రవేశించడంపై రెస్టరంట్ల పరిశ్రమ విభేదిస్తోందని ఆయన తెలిపారు. ఈ చర్య న్యాయమైన పోటీని దెబ్బతీస్తుందని, స్వతంత్ర రెస్టరంట్లకు హాని కలిగిస్తుందని NRAI వాదిస్తోంది. ఆహార బిల్లులపై తప్పనిసరిగా సర్వీస్ ఛార్జీని విధించడాన్ని వ్యతిరేకిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ NRAI, ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టరంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియాతో సహా రెస్టరంట్ సంస్థల పిటిషన్లను మే 9న విచారించడానికి దిల్లీ హైకోర్టు నిర్ణయించింది.

## మైక్రోసాఫ్ట్‌లో 30% కోడింగ్ ఏఐ రాస్తోంది : సత్య నాదెళ్ల

ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కృత్రిమ మేధ వినియోగంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కంపెనీకి సంబంధించి 30 శాతం కోడింగ్‌ను కృత్రిమ మేధ సాయంతోనే రాస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌తో జరిపిన సంభాషణలో ఈ విషయాన్ని వెల్లడించారు.

మంగళవారం కాలిఫోర్నియాలోని మెన్లో పార్క్‌లో నిర్వహించిన మెటా లామా ఏఐ డెవలపర్ కార్యక్రమంలో పాల్గొన్న నాదెళ్ల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడారు. కంపెనీకి సంబంధించి 20 నుంచి 30 శాతం కోడ్‌ను కృత్రిమ మేధతోనే రూపొందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యత కోసం ఏఐ ఆధారిత టూల్స్‌పై ఆధారపడటం పెరుగుతోందన్నారు. క్రమంగా వీటి వినియోగం అధికమవుతోందన్నారు. మెటా లామా మోడల్‌పై మాట్లాడిన జుకర్‌బర్గ్.. త్వరలో మరిన్ని ఏఐ మోడళ్లను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.

## ఏఐ ఫీచర్స్‌తో మోటోరోలా ఎడ్జ్ 60 ప్రో



ప్రముఖ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ మోటోరోలా వరుస స్మార్ట్‌ఫోన్‌లను భారతీయ మార్కెట్‌లోకి విడుదల చేస్తోంది. ఇప్పటికే మోటోరోలా ఎడ్జ్ 60, మోటోరోలా ఎడ్జ్ 60 స్టైలస్ ఫోన్లను తీసుకొచ్చిన సంస్థ ఇప్పుడు ప్రీమియం ధరల శ్రేణిలో సరికొత్త ఫీచర్లతో మోటోరోలా ఎడ్జ్ 60ప్రోను విడుదల చేసింది.

మోటోరోలా ఎడ్జ్ 60ప్రో 6.7 అంగుళాల 1.5 ప్యానల్, 120Hz రీఫ్రెష్ రేటు కలిగిన డిస్‌ప్లేతో వస్తోంది. హెచ్‌డీఆర్10ను సపోర్ట్ చేస్తుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌ను కలిగి ఉండటం విశేషం. ఎండలోనూ స్క్రీన్ ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడొచ్చు. ఇక ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఎక్స్‌ట్రీమ్ ప్రాసెసర్‌ను ఉపయోగించారు. పదహారు 5జీ బ్యాండ్స్‌ను ఇది సపోర్ట్ చేస్తుంది. అవుటాఫ్‌ది ది బాక్స్ ఆండ్రాయిడ్ 15తో ఈ ఫోన్ పని చేస్తుంది. మూడేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇస్తామని మోటోరొలా హామీ ఇస్తోంది. ఇక కెమెరాల విషయానికొస్తే వెనకవైపు 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా, 10 మెగాపిక్సెల్ టెలిఫొటోలెన్స్, 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరాలను ఇచ్చారు. అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా మ్యాక్రో కెమెరాగానూ పనిచేస్తుంది. టెలి ఫొటోలెన్స్ కెమెరాను ఉపయోగించి, 3ఎక్స్ వరకూ ఆప్టికల్ జూమ్, 50ఎక్స్ వరకూ సూపర్ జూమ్‌తో ఫొటోలను తీయొచ్చు. ఇక సెల్ఫీల కోసం ముందువైపు 50 మెగాపిక్సెల్ కెమెరాను ఇచ్చారు.

ఇక ధర విషయానికొస్తే 8జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.29,999 కాగా, 12జీబీం256జీబీ వేరియంట్ ధరను రూ.33,999గా నిర్ణయించారు. ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులపై రూ.1500 నుంచి రూ.1000 వరకూ డిస్కౌంట్ లభిస్తోంది. ఫ్లిప్‌కార్ట్, మోటోరొలా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ఫోన్లను కొనుగోలు చేయొచ్చు.

## కోరమాండల్ లాభం రూ.578 కోట్లు

హైదరాబాద్: కోరమాండల్ ఇంటర్నేషనల్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఏకీకృత ఖాతా ప్రకారం రూ.5,114 కోట్ల ఆదాయాన్ని, రూ.578.46 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకు క్రితం ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.3,996 కోట్లు, నికర లాభం రూ.164 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోలిస్తే ఆదాయం 28 శాతం, నికర లాభం 252 శాతం మేరకు పెరిగాయి. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయం రూ.24,444 కోట్లు, నికర లాభం రూ.2,055 కోట్లుగా

నమోదయ్యాయి. 2023–24లో ఆదాయం రూ.22,290కోట్లు, లాభం రూ.1,641గా నమోదయ్యాయి

. జిప్సం ఆధారిత నిర్మాణ సామగ్రి ఉత్పత్తి కోసం కోరమాండల్ కెమికల్స్‌లో రూ.65 కోట్ల వరకూ ఈక్విటీ పెట్టుబడులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఫలితాల సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎస్.శంకరసుబ్రమణియన్ మాట్లాడుతూ.. విక్రయాలు పెరగడంతో ఆదాయాల్లో వృద్ధి కనిపించిందని పేర్కొన్నారు. మహారాష్ట్ర, తమిళనాడుల్లోనూ రిటైల్ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు.



# రాజాసాబ్‌ను కిరణ్ అబ్బవరం కాపీ కొట్టాడా?

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కె రాంప్.. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు.ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో ÷ర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు.ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.కిరణ్ అబ్బవరం ? చేతన్ భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'ఎస్ఆర్ కళ్యాణమండపం', 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రాలు మంచి స్పందన పొందాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమయ్యారు. రాంప్ చిత్రం 2025లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మాస్ కామెడీ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ఈ సినిమా మంచి హైప్‌ను సొంతం చేసుకుంటోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. మరి కిరణ్ అబ్బవరం ఈసారి బాక్సాఫీస్ దగ్గర ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి. ఇక ఇదిలా ఉంటే కిరణ్ అబ్బవరం సతీమణి రహస్య గోరఖ్ ఈ ఏ డాది మేలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే.



# సెంటిమెంట్‌తో పాటు ఎమోషన్స్

తమ్ముడు చిత్రంపై దర్శకుడు శ్రీరామ్ వేణు సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ 'తమ్ముడు'. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'తమ్ముడు' సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను డైరెక్టర్ శ్రీరామ్ వేణు వివరించారు. 'తమ్ముడు' సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్ లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్ ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు గారు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది 'తమ్ముడు'లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. 'తమ్ముడు' కథ విని దిల్ రాజు గారు బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. తమ్ముడు' ప్రమోషన్స్ లో అందరూ పాల్గొంటున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ బిజీ వల్ల నేను ఎక్కువగా పార్టిసిపేట్ చేయలేకపోతున్నా. ప్రమోషన్స్ కు డైరెక్టర్స్ లీడ్ తీసుకోవడం అనేది ఇప్పుడు ట్రెండ్ గా మారింది. మేమూ అదే ఫాలో అవుతున్నాం. ఒక గర్వం నిలబడటానికి జరిగిన యుద్ధమే తమ్ముడు మూవీ.

# జూలై 11న మిరపకాయ్ రీ రిలీజ్

మాస్ మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ నటించిన 'మిరపకాయ్' మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్' మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్స్‌తో పాటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది మరో క్యారెక్టర్.. రిచా గంగోపాధ్యాయ్ ఫ్రెండ్ పాత్రలో కనిపించిన స్నిగ్ధ. నటనా శైలితో పాటు తన ప్రత్యేకమైన వాయిస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న స్నిగ్ధ, అప్పట్లో బాగా పాపులర్ అయ్యింది. తాజాగా 'మిరపకాయ్' రీ-రిస్ట్ ప్రకటన వెలువడిన నేపథ్యంలో, స్నిగ్ధ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మాస్ రాజా రవితేజ కుమ్మేసిన బ్లాక్‌బస్టర్ 'మిరపకాయ్' మళ్లీ థియేటర్లలోకి వస్తోంది. తప్పకుండా చూడండి!' అంటూ ఆమె ఓ పోస్ట్ కూడా చేసింది. అయితే ఆమె పూర్తిగా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది.



# అదిరిపోయేలా హరిహర వీరమల్లు ట్రైలర్

కింగ్‌డమ్ మూవీ చూసాక చెప్పండి హైట్ క్రియేట్ చేసిన నిర్మాత నాగవంశీపవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారి నటిస్తున్న పిరియాడిక్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలుత జూన్ 12న విడుదల కావాల్సిన ఈ చిత్రం, కొన్ని కారణాల వల్ల జూలై 24కు వాయిదా పడింది. అయితే ఈ లోపు అభిమానుల్లో ఉత్సాహం పెంచేందుకు జూలై 3న ట్రైలర్‌ని విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.అయితే ఈ ట్రైలర్‌పై నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.మీరు ఏమి ఊహిస్తున్నారో నాకు తెలియదు? కానీ జూలై 3న రండి. మీకో పెద్ద సర్‌ప్రైజ్ ఉంది!హరిహర వీరమల్లు ట్రైలర్ అసాధారణంగా ఉంటుంది. మీరు గతంలో ఎప్పుడు పవన్‌ని చూడని విధంగా చూస్తారు. అంతేకాదు దానిని ఫీల్ అవుతూనే దానిని గురించి చర్చిస్తారంటూ హైప్ క్రియేట్ చేశారు. ఈ వ్యాఖ్యలతో ఫ్యాన్స్ లో ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పవన్ కళ్యాణ్ యాక్షన్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఎలా ఉంటుందో చూడాలని వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ ఇందులో ఓ పోరాట యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్ గా ఎం.ఎం. కీరవాణీ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయిన ఈ సినిమా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్, గ్రాండ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా, తెలుగు ప్రేక్షకులకే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు నిర్మాత నాగ వంశీ తాజాగా విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' సినిమా గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై నాగ వంశీ స్పందిస్తూ..'కింగ్‌డమ్‌కు సంబంధించి ఏ పోస్ట్ చేసినా ట్రోల్స్ వస్తున్నాయనేది నిజం. కాకపోతే నన్ను నమ్మండి? సినిమా విడుదలయ్యాక, వెండితెరపై అద్భుతం చూపించేందుకు మా టీమ్ ఎంతో కష్టపడుతోంది. ఈ మూవీ చూసిన తర్వాత మీరు ఫీల్ అయ్యే అనుభవం అసాధారణంగా ఉంటుంది అని తెలిపారు.





# పూరీ,ఛార్మితో కలసిపోయిన జెబిఎన్

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ సినిమా వస్తుంది. డబుల్ ఇస్మార్ట్ వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైనా హిట్ కొట్టాలని పట్టుదలగా ఉన్నాడు పూరి. ఈ నేపథ్యంలో సేతుపతితో సినిమా కోసం కథ చాలా పవర్ఫుల్ గా రెడీ చేశాడని టాక్ ఉంది. పూరి, విజయ్ సేతుపతి కాంబోలో మొదటి సినిమా కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ టబూ, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ సేతుపతి సరసన సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. కాగా ఈ సినిమాను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఛార్మి, పూరి జగన్నాథ్ సంయుక్తంగా నిర్మాణం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో మరొక నిర్మాత వచ్చి చేరాడు. జేబీ మోషన్ పిచర్స్ అధినేత జెబి నారాయణ నిర్మాతగా పూరి సేతుపతి సినిమా కోసం పూరి కనెక్ట్స్ తో చేతులు కలిపారు. ఈ విషయాన్నీ అధికారికంగా ప్రకటించింది టీమ్. భారీ కాస్టింగ్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి విష్ణు రెడ్డి సీఈఓగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో బిజీగా ఉన్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానుంది. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'బెగ్గర్' తో పాటు 'భవతి బిక్షామ్ దేహి' అనే టైటిల్ కూడా పరిశీలనలో ఉన్నాయి.



# అల్లరి నరేశ్ ఆల్కహాల్ మూవీ

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది.




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,